TELANGANA RISING
CURE - PURE - RARE

www.hamsakalam.com
PRGI: TGTEL/26/A3129
సంచలన తెలుగు దినపత్రిక

# హంస కలం వార్త

HAMSA KALAM VARTA
చీఫ్ ఎడిటర్: వడ్ల మధుసూదన్ చారి





EDITOR :VADLA MADHUSUDHAN CHARY MEDCHAL /MALKAJGIRI VOLUME:1 ISSUE:70 MONDAY , JULY 20,2026 PAGES:8 COST: 4 /-

ఎడిటర్ : వడ్ల మధుసూదన చారి మేడ్చల్ /మల్కాజిగిరి సంపుటి : 1 సంచిక : 70 సోమవారం 20 జూలై 2026 పేజీలు :8 వెల: 4/-


## ప్రజలకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా ప్రభుత్వ లక్ష్యం



రొంపేడు గ్రామంలో 33/11 కె.వి. విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన.

ముత్యాలంపాడు క్రాస్ రోడ్ వద్ద నూతన 33/11 కె.వి. విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించి ప్రజలకు అంకితం

విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా మౌలిక సదుపాయాల విస్తరణకు ప్రభుత్వం ప్రాధాన్యం.

1912 టోల్ ఫ్రీ సేవలు, పవర్ అంబులెన్స్‌లతో విద్యుత్ సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు.

వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హంసకలం వార్త

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు జిల్లా కలెక్టర్ అంకిత్ మర్యాదపూర్వకంగా పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఇల్లందు మండలం రొంపేడు గ్రామంలో నూతనంగా 3కోట్ల 25 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న 33/11 కె.వి. విద్యుత్ మిగతా2లో

## రైతులు ఆరుతడి పంటలకే మొగ్గు చూపాలి



- సమష్టిగా నిలబడదాం.
- మిషన్ మోడ్‌లో ఎల్‌నినోను ఎదుర్కొందాం.
- కరీంనగర్‌లో ఉమ్మడి జిల్లా సమీక్షలో జిల్లా ఇన్చార్జి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హంసకలం వార్త : ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు, ప్రజలను కాపాడేందుకు ప్రభుత్వ యంత్రాంగం మొత్తం మిషన్ మోడ్‌లో పనిచేయాలని వ్యవసాయ శాఖ మంత్రి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వార్డు సభ్యుడి నుంచి ఎంపీ వరకు, పంచాయతీ కార్యదర్శి నుంచి జిల్లా కలెక్టర్ వరకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి ఈ ప్రకృతి విపత్తును ఎదుర్కోవాలని సూచించారు. ఎమ్మెల్యేలు మిగతా2లో



## వర్షపు నీటి ప్రతి చుక్కను ఒడిసిపట్టాలి

**రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

హంసకలం వార్త:

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఇంకుడు గుంతల నిర్మాణాన్ని ఉద్యమంలా చేపట్టాలని, ఇంటి నిర్మాణ అనుమతులు ఇచ్చే సమయంలో రైన్‌వాటర్ హార్వెస్టింగ్, ఇంకుడు గుంతల నిర్మాణాన్ని తప్పనిసరి (మాండేటరీ) చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు సూచించారు. కరీంనగర్ మిగతా2లో

# గాంధీభవన్‌కు రావొద్దు..

# నేతలకు సీఎం రేవంత్ కఠిన ఆదేశాలు!

- ఎస్ఐఆర్‌పై రేవంత్ కఠిన ఆదేశాలు
- ఆగస్టు 3 వరకు క్షేత్రస్థాయిలోనే ఉండాలని నేతలకు సూచన
- గాంధీభవన్‌కు రావొద్దన్న సీఎం
- నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరిక
- ఉత్తమ 100 బీఎల్ఏలకు రాహుల్‌తో కలిపిస్తామని హామీ



హంసకలం వార్త: ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి పార్టీ నాయకత్వాన్ని అప్రమత్తం చేశారు. ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించ బోమని స్పష్టం చేశారు. ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా ప్రతి నాయకుడు క్షేత్రస్థాయిలో ఉండి ప్రక్రియను పర్యవేక్షి ంచాలని ఆదేశించారు. ఎస్ఐఆర్‌పై నేడు నిర్వహించిన వర్చువల్ మిగతా2లో



## రైతులకు నీళ్లు ఇచ్చేదాకా.. వదిలిపెట్టం

హంసకలం వార్త : కాళేశ్వరం ప్రాజెక్ట్ వద్ద మోటార్లు ఆన్ చేసి.. రైతన్నకు సాగు నీరు ఇవ్వాలని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. గోదావరి జలాలు వచ్చినవి వచ్చినట్లు కిందకి వదులుతున్నారని మిగతా2లో

## భూత్పూర్‌లోని పౌల్ట్రీఫారంపై ఈగల్ ఫోర్స్ దాడి.. అల్ప్రాజోలం స్వాధీనం



హంసకలం వార్త : మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్‌లోని పౌల్ట్రీ ఫారంపై ఈగల్ ఫోర్స్, నార్కోటిక్స్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో అక్రమంగా తయారు చేస్తున్న కిలోకు పైగా అల్ప్రాజోలంను స్వాధీనం చేసుకున్నారు. అందుకు సంబంధించి మొత్తం 35 మందిని గుర్తించారు. వారిలో 12 మందిని అరెస్ట్ చేశారు. మరో 23 మంది పరారీలో ఉన్నారు. వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. హైదరాబాద్ నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్‌లో వారిపై క్రైమ్ నెం. 20/2026 మిగతా2లో

## యువతను రెచ్చగొట్టడం మానుకోవాలి



**కేటీఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ శ్రీధర్ బాబు**

హంసకలం వార్త: రాష్ట్రంలో నిరుద్యోగ నిరసనలపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కౌంటర్ ఇచ్చారు. కరీంనగర్‌లో శనివారం మీడియాతో మాట్లాడిన ఆయన.. నిరుద్యోగ యువతను కేటీఆర్ రాజకీయ ప్రయోజనాల కోసం మిగతా2లో


## టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్‌కి ఈశ్వరమ్మ లేఖ..



టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కి యాదగిరిగుట్ట బోర్డు మెంబర్ ఈశ్వరమ్మ యాదవ్ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. 2

## ట్రంప్ సంతకానికి విలువే లేదన్న మాట

- ఎంఓయూను అమెరికానే ఉల్లంఘించిందన్న ఇరాన్
- దీంతో ట్రంప్ సంతకానికి విలువే లేదని తేలిందన్న సుప్రీం లీడర్
- ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోవడం ఆ దేశ వైఖరి అంటూ విమర్శలు



హంసకలం వార్త :అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకానికి ఎలాంటి విలువ లేదని ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ విమర్శించారు. ఇటీవల ఇరాన్-అమెరికా మధ్య కుదిరిన శాంతి అవగాహన ఒప్పందం (ఎంఓయూ)ను మిగతా2లో

## శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో కలకలం..

- దేశంలోనే అత్యధికంగా లేజర్ బీమ్ ప్రమాదాలు ఎదుర్కొంటున్న శంషాబాద్ విమానాశ్రయం
- గడిచిన రెండేళ్లలో హైదరాబాద్‌లో 100కు పైగా లేజర్ కేసుల నమోదు
- విమానాశ్రయం చుట్టుపక్కల ఉన్న ఫాంహౌస్‌లు, వెడ్డింగ్ హాళ్లే కారణమని గుర్తింపు



# గాంధీభవన్‌కు రావొద్దు.. నేతలకు సీఎం రేవంత్ కఠిన ఆదేశాలు!

ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి పార్టీ నాయకత్వాన్ని అప్రమత్తం చేశారు. ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా ప్రతి నాయకుడు క్షేత్రస్థాయిలో ఉండి ప్రక్రియను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎస్ఐఆర్‌పై నేడు నిర్వహించిన వర్చువల్ సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, ఎస్ఐఆర్ సమన్వయకర్తలు పాల్గొన్నారు. ఎస్ఐఆర్ బాధ్యతలు అప్పగించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, పార్టీ ఇన్‌ఛార్జిలంతా తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పనిచేయాలని సీఎం ఆదేశించారు. జిల్లాల వారీగా మంత్రులు పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని, చివరి బాధ్యత వారిపైనే ఉంటుందని స్పష్టం చేశారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమన్వయ బాధ్యతలను మరింత సమర్థంగా నిర్వహించాలని సూచించారు. ఎస్ఐఆర్ గడువును ఆగస్టు 3 వరకు పొడిగించడాన్ని అవకాశంగా మలుచుకోవాలని రేవంత్‌రెడ్డి అన్నారు. సోమవారం నుంచి 10 మంది ఇన్‌ఛార్జి మంత్రులు జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొంటూనే ఎంపీలు తమకు కేటాయించిన ప్రాంతాల్లో సమీక్షలు కొనసాగించాలని ఆదేశించారు. బాధ్యతలు నిర్వర్తించని ఎంపీలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటివరకు రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 489 ఎస్ఐఆర్ సమావేశాలు నిర్వహించినట్లు సీఎం తెలిపారు. వెనుకబడిన నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కొంతమంది నాయకులు హైదరాబాద్‌కే పరిమితమై పని చేయడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆగస్టు 3 వరకు గాంధీభవన్‌కు ఎవరూ రావొద్దని సీఎం స్పష్టం చేశారు. చైర్మన్ పదవులు, పార్టీ పోస్టుల కోసం గాంధీభవన్ చుట్టూ తిరిగేవారికి నియామకాలు ఉండవని తేల్చిచెప్పారు. జులై 30న మరోసారి సమగ్ర సమీక్ష నిర్వహించి అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నివేదికలు పరిశీలిస్తామని వెల్లడించారు. బూత్ లెవల్ అధికారుల (బీఎల్ఓ) నివేదికలపై మాత్రమే ఆధారపడొద్దని సీఎం సూచించారు. పార్టీ తరఫున పనిచేస్తున్న బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) నివేదికలను కూడా తప్పనిసరిగా పరిశీలించాలని ఆదేశించారు. పార్టీ బీఎల్ఏలతో నిరంతర సమన్వయం కొనసాగించాలని, క్షేత్రస్థాయిలో వారి సేవలను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. రానున్న పది రోజులు నాయకులంతా నియోజకవర్గాల్లోనే పర్యటించాలని రేవంత్‌రెడ్డి చెప్పారు. గాంధీభవన్ బృందం బీఎల్ఏ, బీఎల్ఓ నివేదికలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అత్యుత్తమంగా పనిచేసిన 100 మంది బీఎల్ఏలకు రాహుల్ గాంధీని కలిసే అవకాశం కల్పించడంతో పాటు ఆయనతో ఫొటో దిగే అవకాశం కూడా ఇస్తామని ప్రకటించారు.

# రైతులకు నీళ్లు ఇచ్చేదాకా.. వదిలిపెట్టం

కాళేశ్వరం ప్రాజెక్ట్ వద్ద మోటార్లు ఆన్ చేసి.. రైతన్నకు సాగు నీరు ఇవ్వాలని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. గోదావరి జలాలు వచ్చినవి వచ్చినట్లు కిందకి వదులుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం సిద్ధిపేటలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన పాదయాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. ప్రతి చుక్కని పట్టిసీమ ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒడిసి పడుతుందని గుర్తు చేశారు. రైతులకు నీళ్లు ఇవ్వమంటే బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను తిడుతున్నారని కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డారు. కేసీఆర్‌ను తిడితే నీళ్లు రావని.. మోటార్లు ఆన్ చేస్తే నీళ్లు వస్తాయని రేవంత్ రెడ్డి ప్రభుత్వంలోని నేతలకు హరీశ్ రావు చురకలంటించారు. రాజకీయం కోసం లక్షలాది మంది రైతుల ఉసురు పోసుకోవద్దంటూ ప్రభుత్వానికి హితవు పలికారు. నీళ్లు లేకుంటే విద్యుత్ ఉత్పత్తి ఆగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఏర్పడే తీవ్ర పరిణామాలకు నీదే బాధ్యత అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన హెచ్చరించారు. రాజకీయాల కోసం రాష్ట్ర భవిష్యత్తును పణంగా పెడుతున్నారంటూ సీఎం రేవంత్‌పై హరీశ్ రావు నిప్పులు చెరిగారు. భద్రాచలం కొట్టుకుపోతు ందంటూ సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అర్థరహితమని అన్నారు. నీళ్లు ఇవ్వడం ఇష్టం లేక ఆయన అలా మాట్లాడుతున్నారని చెప్పారు. వేషాలకు పోవద్దంటూ సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. అన్ని రిజర్వాయర్లు నింపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 60 శాతం తెలంగాణకు సాగు నీరు ఇచ్చే అవకాశం ఉందని వివరించారు. రైతులకు నీళ్లు ఇచ్చే దాక ప్రభుత్వాన్ని వదిలిపెట్టమని మాజీ మంత్రి హరీశ్ రావు హెచ్చరించారు.

# ప్రజలకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా ప్రభుత్వ లక్ష్యం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు జిల్లా కలెక్టర్ అంకిత్ మర్యాదపూర్వకంగా పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఇల్లందు మండలం రొంపేడు గ్రామంలో నూతనంగా 3కోట్ల 25 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న 33/11 కె.వి. విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయగా, టేకులపల్లి మండలం ముత్యాలంపాడు క్రాస్ రోడ్ వద్ద నూతనంగా నిర్మించిన 33/11 కె.వి. విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించేందుకు కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తి, ప్రసారం, పంపిణీ వ్యవస్థలను బలోపేతం చేస్తూ విద్యుత్ మౌలిక సదుపాయాలను వేగంగా విస్తరిస్తున్నట్లు తెలిపారు. కొత్త విద్యుత్ ఉపకేంద్రాల ఏర్పాటు, విద్యుత్ లైన్ల ఆధునికీకరణ, ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాల పెంపు వంటి కార్యక్రమాలను ప్రాధాన్యతతో అమలు చేస్తున్నట్లు తెలిపారు . తెలంగాణ అభివృద్ధిలో సింగరేణి సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సంస్థ అభివృద్ధి, ఉత్పత్తి సామర్థ్యాల పెంపు, ఉద్యోగుల సంక్షేమం, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా బొగ్గు వనరుల వినియోగం కోసం ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతో ందన్నారు. సింగరేణి ప్రాజెక్టుల ప్రభావిత నిర్వాసితులకు న్యాయం చేయడంతో పాటు ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. సింగరేణి కార్మికులతో పాటు విద్యుత్ రంగ సంస్థల ఉద్యోగుల భద్రత కోసం ప్రమాద బీమా పథకాలు అమలు చేస్తున్నామని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రూ.1.20 కోట్ల ప్రమాద బీమా రక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు. గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం ఎస్టీ సబ్‌ప్లాన్ ద్వారా విస్తృత కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. పోడు భూముల హక్కులు పొందిన గిరిజన రైతుల వ్యవసాయాభివృద్ధి కోసం 'ఇందిరా సౌర గిరి జల వికాసం' పథకం ద్వారా ఉచిత సౌర విద్యుత్, బోర్ బావులు, పంపుసెట్లు, డ్రిప్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించారు. వాతావరణ పరిస్థితుల్లో వస్తున్న మార్పుల కారణంగా రాష్ట్రంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతున్నప్పటికీ, ప్రజలకు ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందించేలా విద్యుత్ శాఖ అప్రమత్తంగా పనిచేస్తోందన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 టోల్ ఫ్రీ సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. వైద్యరంగంలోని 108 అత్యవసర సేవల తరహాలో విద్యుత్ శాఖలో ప్రవేశపెట్టిన 'పవర్ అంబులెన్స్' సేవల ద్వారా ట్రాన్స్‌ఫార్మర్లు, వైర్లు, అవసరమైన పరికరాలు, సాంకేతిక సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందాలు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 165 పవర్ అంబులెన్స్‌లు ప్రజలకు సేవలందిస్తున్నట్లు వెల్లడించారు. ఎల్‌నినో ప్రభావంపై శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్న నేపథ్యంలో అన్ని శాఖలు ముందస్తు కార్యాచరణతో సిద్ధంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. తాగునీటి వనరుల పరిరక్షణ, వన్యప్రాణులకు నీటి లభ్యత, వ్యవసాయ రంగానికి అవసరమైన చర్యలు, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల్లో అవగాహన కల్పించడంలో మీడియా, అధికారులు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో విద్యుత్ మౌలిక సదుపాయాల విస్తరణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రొంపేడు, ముత్యాలంపాడు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన నూతన విద్యుత్ ఉపకేంద్రాల ద్వారా విద్యుత్ సరఫరా వ్యవస్థ మరింత బలోపేతమై, విద్యుత్ లోడ్ సమతుల్యం కావడంతో పాటు వినియోగదారులకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగం విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయంగా పనిచేస్తుందని అన్నారు . ఈ కార్యక్రమాల్లో ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎన్‌పీడీసీఎల్) చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ రెడ్డి, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, వైరా శాసనసభ్యులు రామదాస్ నాయక్, విద్యుత్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆరుతడి పంటలకే మొగ్గు చూపాలి

ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధుల సూచనలు పాటిస్తూ ముందుకు సాగాలన్నారు. ఆదివారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎల్‌నినో ప్రభావ తీవ్రతను తగ్గించేందుకు రూపొందించిన ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్ష సమావేశం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, చింతకుంట విజయరమణారావు, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, మక్కాన్ సింగ్, సంజయ్ కుమార్, గంగుల కమలాకర్, కల్వకుంట్ల సంజయ్, మేయర్లు, ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మహేష్ దత్ ఎక్కా, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్, ఉమ్మడి జిల్లాలోని కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఇరిగేషన్, భూగర్భ జలాలు, విద్యుత్ శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.సమావేశంలో ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా జిల్లాలో ప్రాజెక్టుల నీటి నిల్వలు, భూగర్భ జలాల పరిస్థితి, తాగునీటి సరఫరా, ప్రత్యామ్నాయ పంటల సాగు, ఆరుతడి పంటల ప్రోత్సాహం, విద్యుత్ సరఫరా, రైతులకు అవగాహన కార్యక్రమాలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఆయా జిల్లాల కలెక్టర్లు కార్యాచరణ ప్రణాళిక తీసుకుంటున్న చర్యలను సమావేశంలో వివరించారు.జిల్లాల కలెక్టర్లు సిపి ఎస్పీలు వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలు ఇరిగేషన్ భూగర్భ జలాలు, విద్యుత్తు, జిల్లా స్థాయి అధికారులకు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా విపత్కర పరిస్థితులు నెలకొన్నాయని, తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలపై కూడా ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో వర్షపాతం ఆశించిన స్థాయిలో నమోదుకాకపోవచ్చని, అందువల్ల ముందస్తు చర్యలే ప్రజలను రక్షిస్తాయని పేర్కొన్నారు.గ్రామ గ్రామాన రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లించాలని అధికారులను ఆదేశించారు. ఆయిల్‌పామ్‌తో పాటు కందులు, నువ్వులు, వేరుశనగ, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, ఉద్యాన పంటల సాగును నేల స్వభావానికి అనుగుణంగా ప్రోత్సహించాలని సూచించారు.ప్రతి రైతుకు భూగర్భ జలాల పరిస్థితి, సాగునీటి లభ్యత, ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు, వర్షాభావ పరిస్థితులపై స్పష్టమైన అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామసభలు, రైతు వేదికలు, రైతు నేస్తం కార్యక్రమాల ద్వారా ప్రజలకు వాస్తవ పరిస్థితులను వివరించాలని సూచించారు.తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని, నీటి వినియోగంలో పొదుపు పాటించేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ఆదేశించారు. వ్యవసాయ, ఇరిగేషన్, భూగర్భ జలాలు, విద్యుత్ శాఖ అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ జిల్లా కలెక్టర్లకు సమాచారం అందించాలని చెప్పారు.రాష్ట్రంలోని జలాశయాల్లో ఆశించిన స్థాయిలో నీటి నిల్వలు లేవని, భూగర్భ జలాలు రోజురోజుకూ తగ్గుతున్నాయని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్ వ్యవస్థలపై ఉమ్మడి జిల్లా స్థాయిలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రజలకు వాస్తవ పరిస్థితులను వివరించాలని సూచించారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ఇప్పటికే తొమ్మిది రోజుల్లో రూ.9 వేల కోట్లను రైతు భరోసా కింద విడుదల చేసిందని గుర్తు చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే ఈ విపత్తును సమర్థవంతంగా ఎదుర్కోగలమని పేర్కొన్నారు."రైతులు, ప్రజలను కాపాడుకోవడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అందరం సమిష్టిగా నిలబడి, మిషన్ మోడ్‌లో పనిచేసి ఎల్‌నినో ప్రభావాన్ని అధిగమిద్దాం" అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.

## వర్షపు నీటి ప్రతి చుక్కను ఒడిసిపట్టాలి.

జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకుని ప్రజలందరూ ఇంకుడు గుంతలు నిర్మించేలా యుద్ధ ప్రాతిపదికన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. వర్షపు నీటి ప్రతి చుక్కను భూమిలోకి పంపించేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, దీనిని ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి ఉమ్మడి గొంతుకతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు ఆరుతడి, తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలని మంత్రి కోరారు. ప్రకృతి విపత్తును సమిష్టిగా ఎదుర్కోవాలంటే ప్రజల సహకారం అత్యంత అవసరమన్నారు. ప్రకృతి విపత్తును ఎవరూ ఒంటరిగా ఎదుర్కోలేరని, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు కలిసికట్టుగా కదిలితేనే ఎల్‌నినో సవాల్‌ను అధిగమించగలమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## యువతను రెచ్చగొట్టడం మానుకోవాలి..

గత పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో గ్రూప్-1 పరీక్షలను ఎందుకు సక్రమంగా నిర్వహించలేకపోయారో కేటీఆర్ సమాధానం చెప్పాలన్నారు. నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడినందుకు ముందుగా బీఆర్ఎస్ నేతలే యువతకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ఉద్యోగ నియామకాలు వేగవంతం అయ్యాయని మంత్రి స్పష్టం చేశారు. తాము ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల ఉద్యోగాల భర్తీని పూర్తి చేసి తీరుతామని పునరుద్ఘాటించారు. 'మీ పదేళ్ల పాలనలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చేయగలరా?' అని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ నిరుద్యోగుల పక్షానే ఉంటుందని, ప్రతిపక్షాల ట్రాప్‌లో పడి యువత తమ భవిష్యత్తును పాడుచేసుకోవద్దని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు.

## భూత్పూర్‌లోని పౌల్ట్రీఫారంపై ఈగల్ ఫోర్స్ దాడి..

మరో 23 మంది పరారీలో ఉన్నారు. వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. హైదరాబాద్ నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్‌లో వారిపై క్రైమ్ నెం.20/2026 కేసు నమోదు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు మలేలా జయప్రకాశ్ గౌడ్‌ను ఈగల్ ఫోర్స్ గుర్తించింది. 2025లో ఇదే కేసులో అతడు అరెస్టయ్యాడు. ఆరు నెలల పాటు జైలు శిక్ష అనుభవించారు. అనంతరం బెయిల్‌పై విడుదలై.. మళ్లీ డ్రగ్స్ తయారు చేయడం ప్రారంభించినట్లు ఈగల్ ఫోర్స్ గుర్తించింది. అలాగే ఇదే కేసులో కృష్ణయ్య గౌడ్ కీలక నిందితుడుగా ఉన్నారని తెలిపింది. అతడు కూడా పరారీలో ఉన్నాడని పేర్కొంది. అతడు పలుమార్లు ముందస్తు బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించాడని వెల్లడించింది. తాటి కల్లులో కల్తీ కోసం ఈ అల్ప్రాజోలం తయారు చేస్తున్నట్లు ఈ దర్యాప్తులో నిందితులు వెల్లడించారని ఈగల ఫోర్స్ తెలిపింది. పౌల్ట్రీ పారంలో ఈ అల్ప్రాజోలం తయారీ యూనిట్‌ను ధ్వంసం చేసింది. ఇక పరారీలో ఉన్న వారిలో రసాయనాల సరఫరాదారులు, వ్యాపారులు కూడా ఉన్నట్లు గుర్తించింది. జీడిమెట్ల, ప్రశాంత్‌నగర్, ఫతేనగర్, బాలానగర్ ప్రాంతాల నుంచి ఈ రసాయనాల సరఫరా చేసినట్లు కనుగొంది. డ్రగ్స్ తయారీకి అవసరమైన రసాయనాలు సరఫరా చేసిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని ఈగల్ ఫోర్స్ వివరించింది.

## టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్‌కి ఈశ్వరమ్మ లేఖ..

టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కి యాదగిరిగుట్ట బోర్డు మెంబర్ ఈశ్వరమ్మ యాదవ్ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. 24 పేజీలతో ఈ లేఖ రాశారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరారు. జక్కిడి శివ చరణ్ రెడ్డి, జక్కిడి ప్రభాకర్ రెడ్డిలపై చర్యలు తీసుకోకపోవడంతో తనపై బీసీ సంఘాల నుంచి ఒత్తిడి వస్తోందని లేఖలో పేర్కొన్నారు. జక్కిడి శివ చరణ్ రెడ్డిపై చర్యలు తీసుకోకుండా ఆయనకు గన్‌మెన్‌ను కేటాయించారని ఈశ్వరమ్మ యాదవ్ తెలిపారు. బాధితులమైన తమకు రక్షణ కల్పించాల్సింది పోయి అతనికి గన్‌మెన్‌ను కేటాయిస్తారా..? అని ప్రశ్నించారు. ఈ విషయంపై బీసీ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయని చెప్పుకొచ్చారు. గతంలో క్రమశిక్షణ ఉల్లంఘించిన సర్వే సత్యనారాయణ, చామల కిరణ్ కుమార్ రెడ్డి, తీన్మార్ మల్లన్న, భార్గవ్ దేశ్ పాండే, యూత్ కాంగ్రెస్ లీడర్ రాఘవేంద్ర గౌడ్‌లను సస్పెండ్ చేశారని ప్రస్తావించారు. తక్షణమే జక్కిడి శివ చరణ్ రెడ్డి, జక్కిడి ప్రభాకర్ రెడ్డిలపై చర్యలు తీసుకోవాలని ఈశ్వరమ్మ యాదవ్ డిమాండ్ చేశారు.

## ట్రంప్ సంతకానికి విలువే లేదన్న మాట..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకానికి ఎలాంటి విలువ లేదని ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ విమర్శించారు. ఇటీవల ఇరాన్-అమెరికా మధ్య కుదిరిన శాంతి అవగాహన ఒప్పందం (ఎంఓయూ)ను అమెరికానే ఉల్లంఘించిందని ఆరోపించారు. దీంతో ట్రంప్ సంతకం విలువలేనిదనే విషయం మరోసారి రుజువైందని అన్నారు. ఇరాన్ ప్రజలకు విడుదల చేసిన సందేశంలో ఖమేనీ ఈ వ్యాఖ్యలు చేశారు. జూన్ 18న ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మధ్య కుదిరిన ఎంఓయూను అమెరికా పదేపదే ఉల్లంఘిస్తోందని విమర్శించారు. ఈ చర్యతో అమెరికా అసలు స్వరూపం మరోసారి బయటపడిందని, ఒప్పందాలను ఉల్లంఘించడం, ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోవడం ఆ దేశ వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. అమెరికా యుద్ధోన్మాదాన్ని కొనసాగిస్తూ ఇరాన్‌పై మరింత ఒత్తిడి తీసుకురావాలని ప్రయత్నిస్తే మరచిపోలేని గుణపాఠం నేర్పుతామని ఖమేనీ హెచ్చరించారు. రెసిస్టెన్స్ ఫోర్సెస్‌తో కలిసి తగిన సమాధానం ఇస్తామని స్పష్టం చేశారు. ఈ ఎంఓయూ ప్రకారం 60 రోజుల్లో తుది ఒప్పందంపై ఇరు దేశాలు చర్చలు జరపాల్సి ఉంది. అయితే ఇటీవల ఇరాన్‌పై అమెరికా వరుసగా దాడులు చేయగా, ప్రతిగా ఇరాన్ కూడా గల్ఫ్ ప్రాంతంలోని అమెరికా సైనిక స్థావరాలపై క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేసింది. దీంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. అమెరికా ఇప్పటికే ఒప్పందంలోని నిబంధనలను ఉల్లంఘించినందున తాము కూడా ఎంఓయూ కింద ఉన్న నియమాల అమలును నిలిపివేసినట్లు ఇరాన్ ఉప విదేశాంగ మంత్రి కాజెమ్ ఘరీబాబాది తెలిపారు. ప్రస్తుతం తమ ప్రాధాన్యం దేశ రక్షణేనని, చర్చల గురించి ఎలాంటి ప్రక్రియ కొనసాగడం లేదని ప్రభుత్వ టెలివిజన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు.

# సంపాదకీయం

## ఇంధన పంటలకు ఇదే తరుణం!

వచ్చే పదేళ్ల కాలంలో భారత్‌లో అమ్మే అన్ని మోటారు వాహనాలూ ఎలక్ట్రిక్ వెహికిల్స్ మాత్రమే కావాలి. ఒక దశాబ్దకాలంలో మనం దశలవారీగా డీజిల్, పెట్రోల్ వాహనాలను తొలగిస్తూ, వందశాతం ఈవీలకు మళ్లగలిగితే.. మనకు ఏడాదికి 25 కోట్ల టన్నుల భారీ స్థాయి ముడిచమురు అవసరం ఉండదు. బొగ్గు, చమురుపై ఆధారపడటం మానవాళి చరిత్రలో స్వల్పకాలిక దశ మాత్రమే. చివరికి మనకి బొగ్గు, చమురు, గ్యాస్ వనరులు ఖాళీ అవుతాయి. సౌరశక్తిని, జీవపదార్థాన్ని (బయోమాస్) ప్రత్యామ్నాయ ఇంధనంగా మార్చటం మీదే భవిష్యత్తు ఆధారపడి ఉంది. సౌర విద్యుదుత్పత్తి, స్టోరేజీ బ్యాటరీల ద్వారా ఇప్పుడు మనం ఆ ఇంధన స్వప్నానికి మునుపెన్నడూ లేనంత చేరువలోకి వచ్చాం. జీవ పదార్థాన్ని వినియోగ ఇంధనంగా సమర్థవంతంగా మార్చుకోవటానికి కొత్త సాంకేతికతలు ఇప్పుడు మనకో అవకాశాన్నిస్తున్నాయి. మన వ్యవసాయ సాగుభూమి 170--180 మిలియన్ హెక్టార్లు. మొత్తం ప్రపంచ సాగునేలలో ఇది సుమారు 11శాతం. ఏడాది పొడవునా పంటలకు అనుకూలంగా ఉండేలా పుష్కలమైన సూర్యరశ్మి, ఉష్ణోగ్రతలు మనకున్నాయి. మన రుతుపవనాలు కావలసినంత వర్షపాతాన్ని అందిస్తాయి. మన భూములు సారవంతమైనవి. 1950లో భారత్ సుమారు 5.2 కోట్ల మెట్రిక్ టన్నుల ఆహారధాన్యాలను మాత్రమే ఉత్పత్తి చేసింది. దీనివల్ల మనం దిగుమతులపై భారీగా ఆధారపడ్డాం. అలాంటిది, ఇప్పుడు మనకు భారీ మిగులు ఉంది. 2024--25లో రికార్డు స్థాయిలో 35.8 కోట్ల మెట్రిక్ టన్నుల ఆహారధాన్యాలను ఉత్పత్తి చేశాం. దిగుబడుల సమయంలో, మన ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) 8 కోట్ల మెట్రిక్ టన్నుల వరకు గోదాములలో నిల్వ చేస్తోంది. ప్రస్తుతం మన ధాన్యం గిడ్డంగులలో 6 కోట్ల మెట్రిక్ టన్నుల నిల్వలున్నాయి. ఆహారధాన్యాలను ఇలా మనం పెద్దఎత్తున ఉత్పత్తి చేస్తున్నా, వినియోగంలో సమాజం పోకడలు మాత్రం మారిపోయాయి. ప్రజల ఆహారపు అలవాట్లు మారటం, వైవిధ్యభరితం కావటంతో బియ్యం, గోధుమల తలసరి వినియోగం తగ్గిపోయింది. దీంతో మార్కెట్‌లో వాటికి డిమాండ్ పరిమితమైంది. అయినా కూడా ఎప్పుడో కొరతల కాలంలో ప్రవేశపెట్టిన కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) రూపంలో మార్కెట్ ధర కంటే ఎక్కువ చెల్లించి ప్రభుత్వం బలవంతంగా ధాన్యం కొనాల్సి వస్తోంది. వాటిని ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్)లోకి ఇబ్బడిముబ్బడిగా సరఫరా చేస్తోంది. పీడీఎస్‌కి సరఫరా చేసిన ఆహార ధాన్యాలలో సుమారు 40 శాతాన్ని లబ్ధిదారులు మార్కెట్‌లో తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. రీసైక్లింగ్‌తో ఇవి చాలా సందర్భాలలో తిరిగి ఎఫ్‌సీఐకి చేరుతున్నాయి. మరోవంక, ఎంఎస్‌పీ పేరుతో అర్థరహిత ప్రోత్సాహకం ఇస్తుండటంతో రైతులు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలకు మళ్లటానికి విముఖత వ్యక్తం చేస్తున్నారు. ఇంధన పంటల పెంపకానికి సరైన రీతిలో రూపకల్పన చేసి అమల్లోకి తెస్తే, అన్ని సమస్యలనూ ఒక్కసారిగా పరిష్కరించగలదు. రైతులకు ఆదాయం పెరగటం, ఆహారధాన్యాల ఉత్పత్తి తగ్గించటం, గ్రామీణ పారిశ్రామికీకరణను ప్రోత్సహించటం, ఇంధన భద్రత కల్పించటం, చమురు, గ్యాస్ దిగుమతులను తగ్గించటం, పర్యావరణాన్ని పరిరక్షించటం.. ఇవన్నీ ఆ ఒక్క మార్పుతో సాధ్యమవుతాయి. ఉదాహరణకు, హైబ్రిడ్ సూపర్ నేపియర్ గ్రాస్‌ను నీటి వనరులున్న వరి సాగు భూముల్లో పండించటం. ఆ గడ్డి పెంపకానికి ఆ తరహా భూములు అనువైనవి. దీనివల్ల, రైతులు ఎకరాకు ఏడాదికి సుమారు 160 మెట్రిక్ టన్నుల తాజా గడ్డిని పండించగలరు. దీన్నుంచి 8 టన్నుల కంప్రెస్ చేసిన బయోగ్యాస్ (సీబీజీ)ను ఉత్పత్తి చేయవచ్చు. ఇది ఎల్పీజీ(వంటగ్యాస్)కి ప్రత్యామ్నాయం. అంతేకాదు, జీవ ఇంధన నూనె, జీవ కర్బనం (బయోచార్), జీవ ఇంధన ఎరువు వంటివి ఉత్పత్తి చేసి అమ్ముకోవచ్చు. ఈ రకంగా రైతులు ఎకరాకు రూ.80,000 నుంచి 1,00,000 నికర ఆదాయాన్ని ఆర్జించవచ్చు. ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా వెచ్చించనవసరం లేదు. రైతులకు గ్యారంటీగా, స్థిరంగా మంచి ధర లభించేలా భరోసాకు చర్యలు తీసుకుంటే చాలు (ఉదాహరణకు, తాజా నేపియర్ గడ్డి ఎం.టికి రూ.700--800, ఎండు రకానికి టన్నుకు రూ.3,000 వరకు). కాంట్రాక్ట్ వ్యవసాయ పద్ధతిలో ముడిసరుకు లభ్యతకు ఢోకా లేకుండా సీబీజీ పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలను ఆహ్వానించాలి. ప్రభుత్వం ఇప్పటికే అటువంటి పరిశ్రమలకు పెట్టుబడి వ్యయ (క్యాపెక్స్) రాయితీలు, సీబీజీ కొనుగోలుకు హామీ ఇవ్వటం వంటి రూపాల్లో ప్రోత్సాహకాలను ఇస్తోంది. మనం చేయవలసిందల్లా ఈ ప్రక్రియను విస్తృత స్థాయికి విస్తరించటం. కాంట్రాక్ట్ వ్యవసాయం, ఉత్పత్తుల సేకరణకు విధివిధానాలను రూపొందించటం, ముడిసరుకును పరిశ్రమలకు అంతరాయం లేకుండా సరఫరా చేయటం, రైతులకు న్యాయమైన ధర వచ్చేట్లు భరోసా ఇవ్వటం. ఈపాటి ప్రయత్నాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో చేస్తే, పదుల లక్షల ఎకరాల పల్లపు భూమిలో వరి లాంటి పంటలకు బదులు ఇంధనాన్ని ఉత్పత్తి చేయవచ్చు. మనం భారత్‌లో 11.5 కోట్ల ఎకరాలలో వరి పండిస్తున్నాం. ఇందులో రెండు శాతం-- సుమారు 25 లక్షల ఎకరాల భూమిని గనక నేపియర్ గ్రాస్ సాగుకు పూర్తిస్థాయిలో మళ్లించగలిగి, దాన్ని కంప్రెస్ చేసిన బయోగ్యాస్ (సీబీజీ)గా మార్చగలిగితే సూర్యరశ్మి పుష్కలంగా ఉన్న మన భూముల్లో 2 కోట్ల టన్నుల సీబీజీని ఏటా ఉత్పత్తి చేయగలం. భారతదేశానికి వంటగ్యాస్ దిగుమతి అవసరం ఉండదు. ప్రస్తుత ధరల ప్రకారం-- సుమారు రూ.1,50,000 కోట్ల విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేసుకోగలం. భూమి ఉత్పాదకత పెరిగినకొద్దీ, మనం ఇంధన పంటల్ని ఎక్కువ ప్రాంతాలకు విస్తరించవచ్చు. ఆహార భద్రతకు ఢోకా లేకుండానే ఇవన్నీ చేయవచ్చు. అదే విధంగా, భారత్‌లో 21 కోట్ల ఎకరాల అటవీ భూమి ఉంది. మన వాతావరణ పరిస్థితులకు అనుగుణమైన ఇంధన చెట్లను అడవుల్లో పెంచవచ్చు. ఉదాహరణకు, పాప్లర్(కాటన్ వుడ్), విల్లో(కొండ గన్నేరు), యూకలిప్టస్ (నీలగిరి), సరుగుడు, గుమ్మడి టేకు(గహర్), మాంగియం (మక్కం), సుబాబుల్ తదితరాలు. ఒక ఎకరం అటవీ భూమిలో ఏటా ఎకరాకు 5 టన్నుల జీవ పదార్థాన్ని (బయోమాస్) సాధారణంగా ఉత్పత్తి చేయవచ్చు. జీవ పదార్థాన్ని ఇంధనంగా పూర్తిస్థాయిలో మార్చటానికి ఇప్పుడు సాంకేతికతలు(పైరోలిసిస్, ఎంజైమ్‌లు) అందుబాటులో ఉన్నాయి. అటవీ భూమిలో సుమారు 10శాతం గనక ఇంధన వృక్షాల పెంపకానికి కేటాయించగలిగితే బయోఇథనాల్, జీవ ఇంధన నూనె, జీవ కర్బనం లేదా సుమారు 2.5 కోట్ల టన్నుల దిగుమతి నూనెకు సమానమైన విలువగల రసాయనాల్ని మనం ఉత్పత్తి చేయగలం.

# ఆదర్శం విడిచి.. అరాచకం వైపు!





నాయకుడు ప్రజలకు ఆదర్శంగా ఉండాలా? ప్రజలే నాయకుడికి ఆదర్శంగా ఉండాలా? ప్రజలను ముందుండి నడిపించేవాడే నాయకుడు కనుక నాయకుడే ఆదర్శంగా ఉండాలి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో మన నాయకులు ప్రజలకు ఆదర్శంగా ఉండేవారు. మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి నాయకులు చెప్పిన మాటలను ప్రజలు తూచా తప్పకుండా ఆచరించేవారు. మహాత్మాగాంధీ ఒక్క పిలుపు ఇవ్వగానే మహిళలు ముందుకు వచ్చి తమ ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలను విరాళంగా ఇవ్వడం మనకు తెలిసిందే. అప్పట్లో నాయకులపై ప్రజలకు అంత నమ్మకం ఉండేది. తాజాగా అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో బంగారం కొనుగోళ్లు చేయవద్దని ప్రధాని నరేంద్ర మోదీ చేసిన విజ్ఞప్తికి కూడా ప్రజలు స్పందించారు. దీంతో దేశంలో బంగారం వినియోగం తగ్గుతోంది. అయితే, కాలక్రమంలో రాజకీయ నాయకులపై ప్రజలకు నమ్మకం పోతోంది. నాయకులు చెప్పే మాటలను ప్రజలు పెద్దగా విశ్వసించడం లేదు. ఎన్నికల సమయంలో నాయకులు ఇచ్చిన హామీలు మాత్రమే ప్రజలను ప్రభావితం చేస్తున్నాయి. అంతులేని హామీల విషయంలో రాజనీతిజ్ఞత మాత్రం కనిపించడం లేదు. రాష్ట్రాలతోపాటు దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్న ఉచిత పథకాలపై ప్రజల్లో ఆందోళన నెలకొంది. అయితే పిల్లి మెడలో ఎవరు గంట కట్టాలి? అన్న ప్రశ్న వేధిస్తున్న సమయంలో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో చోటుచేసుకున్న పరిణామం ఒకింత ఉపశమనం కలిగిస్తోంది. ఆ ఎన్నికల్లో సినీ నటుడు జోసెఫ్ విజయ్ ఏర్పాటు చేసిన టీవీకే పార్టీ అధికారంలోకి వచ్చింది. అభ్యర్థులు ఎవరో ఓటర్లకు తెలియదు. తమ ఓటర్లు ఎవరో, నియోజకవర్గాల సరిహద్దులు ఏమిటో అభ్యర్థులకు తెలియదు. ఓట్ల కొనుగోలుకు పైసా ఖర్చు చేయలేదు. అయినా మెజారిటీ స్థానాలలో టీవీకే అభ్యర్థులు విజయం సాధించారు. ఎన్నికల్లో గెలుపోటములను డబ్బు మాత్రమే ప్రభావితం చేయజాలదని తమిళనాడు ఎన్నికలు రుజువు చేశాయి. ఈ ఎన్నికల సందర్భంగా ఆదర్శంగా వ్యవహరించిన జోసెఫ్ విజయ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా అంతే ఆదర్శంగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యమంత్రి పదవిని ఒక బాధ్యతగా నిర్వహిస్తున్నారు. ఉదయం 10.30 గంటలకు భోజనం క్యారియర్‌తో సచివాలయానికి వస్తున్న ముఖ్యమంత్రి... కార్యాలయ పనివేళలు ముగియగానే సాయంత్రం 5 గంటలకు ఇంటికి వెళ్లిపోతున్నారు. మనకు తెలిసిన రాజకీయాలలో జోసెఫ్ విజయ్ వ్యవహార శైలి వినూత్నంగా ఉంది. ప్రభుత్వంలో అవినీతికి స్థానం లేదని రుజువు చేయడానికి ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారు. ఎన్నికల్లో విజయం సాధించిన తనను అభినందించడానికి వచ్చిన పారిశ్రామిక, వ్యాపారవేత్తలతో సీఎం విజయ్ డిప్లమాటిక్‌గా మెలుగుతున్నారు. వివిధ శాఖలలో టెండర్లు, ఇతరత్రా నిర్ణయాలు పారదర్శకంగా జరిగిపోతున్నాయి. టెండర్ల నిబంధనల ప్రకారం ఆటోమేటిగ్గా ఖరారవుతున్నాయి. లాలూచీలకు తావుండటం లేదు. అంతా ఆన్‌లైన్లో పారదర్శకంగా జరిగిపోతున్నాయి. ప్రభుత్వ అధికారులు లంచాలు డిమాండ్ చేస్తే ఫిర్యాదు చేసే వెసులుబాటు కూడా కల్పించారు. రాష్ట్రాలలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా మద్యం కొనుగోళ్లలో అధికార పార్టీకి మామూళ్లు అందడం ఆనవాయితీగా వస్తోంది. తమిళనాడులో ఈ ధోరణికి కూడా ఇప్పుడు అడ్డుకట్ట వేశారు. అధికార పార్టీకి కమీషన్లు ఇచ్చేవారు ఆ మేరకు ప్రభుత్వానికి సరఫరా చేసే మద్యం ధరలు తగ్గించాలని ముఖ్యమంత్రి విజయ్ ఆదేశించారట! దీంతో ప్రభుత్వ కొనుగోలు ధర తగ్గి ఆదాయం పెరిగింది. ముఖ్యమంత్రి అండ చూసుకొని ప్రజలు కూడా ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులను ఎక్కడికక్కడ నిలదీస్తున్నారు. మొత్తం మీద జోసెఫ్ విజయ్ ప్రస్తుతం ఆదర్శ సీఎంగా పనిచేస్తున్నారు. ఫలితంగా ప్రజలకు ఆయనపై నమ్మకం మరింత పెరిగిందని చెబుతున్నారు. దండిగా డబ్బున్న వారికే పార్టీ టికెట్లు ఇవ్వడానికి అలవాటుపడిన రాజకీయ పార్టీలకు జోసెఫ్ ఆదర్శంగా నిలిచారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో రాజకీయాలు ఇంతే ఆదర్శంగా ఉండేవి.

**-నాడు తెలుగు నాట...**

ఎన్టీఆర్ రాజకీయ రంగ ప్రవేశం చేశాక తెలుగునాట కూడా ఇటువంటి ఆదర్శ పోకడలను చూశాం. రాజకీయ నేపథ్యం లేని యువతీ యువకులకు ఎన్టీఆర్ టికెట్లు ఇచ్చి గెలిపించుకున్నారు. 1983లో తెలుగుదేశం పార్టీ టికెట్ పొందిన జీవన్‌రెడ్డి, ప్రతిభాభారతి, యనమల రామకృష్ణుడు వంటి వారు అతి స్వల్ప వ్యయంతో, అంటే పది నుంచి పదిహేను వేల రూపాయల ఖర్చుతో ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ తొమ్మిది నెలలకే అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టించడమే కాకుండా ప్రభుత్వంలో అవినీతికి తావు లేకుండా చేశారు. మంత్రులు, శాసనసభ్యులు అవినీతికి పాల్పడాలంటే వణికిపోయేవారు. అప్పట్లో కూకట్‌పల్లి నుంచి గెలిచిన ఎం.రామచంద్రరావును కార్మిక శాఖ మంత్రిగా నియమించారు. ఆయన అవినీతికి పాల్పడుతున్నారని ఎన్టీఆర్‌కు సమాచారం అందింది. దీంతో సదరు మంత్రిపై నిఘా పెట్టవలసిందిగా అవినీతి నిరోధక శాఖను ఎన్టీఆర్ ఆదేశించారు. ఆ శాఖకు అప్పట్లో వి.అప్పారావు అధిపతిగా ఉండేవారు. ఎన్టీఆర్ ఆదేశాల మేరకు అవినీతి నిరోధక శాఖ అధికారులు వలపన్ని సచివాలయంలో మంత్రి రామచంద్రరావు పది వేల రూపాయలు తీసుకుంటుండగా నేరుగా పట్టుకున్నారు. లంచం తీసుకున్న కేసులో ఒక మంత్రిని పట్టుకోవడం అదే ప్రథమం. అప్పట్లో అదో సంచలనం. అయితే రాజకీయాల్లో ఆదర్శంగా ఉండటం అంత ఆషామాషీ కాదని తెలియడానికి ఎన్టీఆర్ అంతటి నాయకుడికీ ఎంతో కాలం పట్టలేదు. ఈ సంఘటన జరిగిన కొంత కాలానికే నాదెండ్ల భాస్కరరావు రూపంలో ఎమ్మెల్యేలు సంఘటితమై అప్రజాస్వామికంగా ఎన్టీఆర్‌ను గద్దె దించారు. ఆ తర్వాత జరిగిన ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటం, ఎన్టీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావడం తెలిసిందే. ఈ నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ ఎంత కాలం నిక్కచ్చిగా రాజకీయాలు చేయగలరో వేచి చూడాలి. రాజకీయాల్లో డబ్బు ప్రభావం లేని రోజుల్లోనే నిజాయితీగా ప్రభుత్వాన్ని నడపడం కష్టతరమని ఎన్టీఆర్ ఉదంతంలో రుజువైంది. ఇప్పుడు అవినీతి ప్రజల దైనందిన జీవితంలో భాగమైపోయింది. రాజకీయాల్లో కూడా అవినీతి ఒక భాగమైంది. ప్రజలు కూడా అవినీతిని పట్టించుకోవడం లేదు. దానికి అలవాటు పడిపోయారు. ఎన్టీఆర్ తర్వాత రాజకీయాల్లో మార్పు సాధ్యమని జోసెఫ్ విజయ్ నిరూపిస్తున్నారు. అయితే, ఇది ఎంత కాలం? అన్న ప్రశ్న ఉండనే ఉంది.

**-వ్యవస్థీకృత అవినీతి**

ఎన్టీఆర్ తర్వాత రాజకీయాల్లో విలువలు క్రమంగా క్షీణిస్తూ వచ్చాయి. దేశవ్యాప్తంగా నెలకొన్న ఈ ధోరణి తెలుగు రాష్ట్రాలను కూడా కమ్మేసింది. వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో అవినీతి వ్యవస్థీకృతం అయింది. టెండర్ల వ్యవస్థకు నిర్వచనం మారిపోయింది. ప్రభుత్వ పెద్దలు ఎంపిక చేసిన వారికే టెండర్లు దక్కే విధానం అమల్లోకి వచ్చింది. టెండర్లు పొందిన వారు నాయకులకు ఆరు శాతం కమీషన్ ఇవ్వడం ఒక రకంగా చట్టబద్ధమైపోయింది. రాజశేఖరరెడ్డి అమలు చేసిన ఈ విధానం ఆ తర్వాత దేశంలోని అన్ని రాష్ట్రాలకూ విస్తరించింది. ఫలితంగా అవినీతి వ్యవస్థీకృతం అయింది. తెలుగునాట విలువల క్షీణత దాదాపు మూడు దశాబ్దాల క్రితమే మొదలైంది. అయితే రాజకీయ వైషమ్యాలు ఒక స్థాయికి మించి దిగజారలేదు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావానికి ముందు కాంగ్రెస్‌కు కాంగ్రెస్ పార్టీయే ప్రధాన ప్రత్యర్థిగా ఉండేది. తెలుగుదేశం పార్టీ ఏర్పాటు తర్వాత రాజకీయాల్లో ఉద్రిక్తతలు చోటుచేసుకోవడం మొదలైంది. కులాలను కూడా రాజకీయాల్లోకి తీసుకొచ్చారు. ఈ పాపానికి కాంగ్రెస్ నాయకులే కారణం. అప్పటి నుంచీ తెలుగునాట కులాల కుంపట్లు రాజుకున్నాయి. రాష్ట్ర విభజన తర్వాత పరిస్థితి మరింత వికటించింది. తెలంగాణలో కులాల రొచ్చు ఉండేది కాదు. అలాంటిది ఇప్పుడు తెలంగాణలో కూడా ఈ జాడ్యం విస్తరిస్తోంది. నాయకుల మధ్య వైషమ్యాలు పెరిగిపోయాయి. రాజకీయ విభేదాల స్థానంలో వ్యక్తిగత కక్షలు రంగప్రవేశం చేశాయి. తెలంగాణలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబానికి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మధ్య వ్యక్తిగత స్థాయిలో వైరం ఏర్పడింది. ఇరుపక్షాలు కళ్లలో కళ్లు పెట్టి చూసుకోలేని పరిస్థితి. ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితులు మరింత దిగజారాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు-- మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి. ఈ కక్షలు, కార్పణ్యాలు కార్యకర్తల స్థాయి వరకు విస్తరించాయి. సత్యం ‘వధ’ -- ధర్మం ‘చెర’ అన్నట్టుగా పరిస్థితి తయారైంది. నాయకులు చెబుతున్న దాంట్లో ఏది నిజమో, ఏది అబద్ధమో తెలుసుకోలేని పరిస్థితి. తెలుసుకోవాలన్న ఆసక్తి కూడా ప్రజల్లో ఉండటం లేదు. ఎందుకంటే ప్రజలు కూడా రెండు శిబిరాలుగా విడిపోయారు. ఒక వర్గం కూటమికి కొమ్ము కాస్తుండగా, మరో వర్గం జగన్‌రెడ్డి వైపు నిలబడుతోంది. దీంతో అధికారం నిలబెట్టుకోవడం కోసం కూటమి నాయకులు, కోల్పోయిన అధికారాన్ని తిరిగి పొందడం కోసం జగన్మోహన్‌రెడ్డి ఆపసోపాలు పడుతున్నారు. ఈ క్రమంలో అన్ని హద్దులూ చెరిగిపోతున్నాయి. ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన నాయకులు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఈ విషయంలో జగన్మోహన్‌రెడ్డికి మరెవరూ సాటిరారు అన్నట్టుగా పరిస్థితి ఉంది. 3-వ-జ.యజూస్త్ర బాధ్యత మరిచిన నాయకుడు... ధికారంలో ఉన్న కూటమిని రాజకీయంగా ఇబ్బంది పెట్టాలన్న తపనతో జగన్‌రెడ్డి తప్పు చేసిన వారిని కూడా గుడ్డిగా సమర్థిస్తున్నారు. గత కొంత కాలంగా ఆయన చేస్తున్న పరామర్శలు, జరుపుతున్న పర్యటనలు ఈ విషయాన్ని రుజువు చేస్తున్నాయి. ముఖ్యమంత్రిగా ఐదేళ్లు పనిచేసి, మళ్లీ ముఖ్యమంత్రి కావాలనుకుంటున్న వ్యక్తి బాధ్యతగా వ్యవహరించాలని ప్రజలకు చెప్పాల్సింది పోయి తప్పు చేసిన వారిని సమర్థించడం దిగజారుతున్న రాజకీయాలకు నిదర్శనమని చెప్పక తప్పదు. గుంటూరు జిల్లాలో గంజాయి వ్యాపారంతో సంబంధం ఉన్న వారిని పోలీసులు బహిరంగంగా కొట్టారు. చట్ట ప్రకారం అది నేరమే. అయితే పరామర్శ పేరిట అక్కడకు వెళ్లిన జగన్‌రెడ్డి గంజాయి వ్యాపారం చేసిన రౌడీ మూకను సుద్దపూసలుగా పేర్కొంటూ సమర్థించడంతో ప్రజలు నివ్వెరపోయారు. అప్పటి నుంచి సందర్భం ఏదైనా జగన్‌రెడ్డి తన విపరీత పోకడలను ప్రదర్శిస్తున్నారు. పార్టీపరంగానే కాకుండా తన సొంత మీడియా ద్వారా కూడా ఆయన నేర ప్రవృత్తికి అండగా నిలిచే ప్రయత్నం చేస్తున్నారు. విజయవాడ లాకప్ డెత్ కేసు విషయంలో కూడా కులాన్ని తెర మీదకు తెచ్చారు. తాజాగా మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడు చేసిన మోటర్ సైకిల్ ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించగా, పద్దెనిమిదేళ్ల చిన్న పిల్లాడు ఏదో తెలియక యాక్సిడెంట్ చేస్తే మానవత్వం లేకుండా శిక్షించాలని ప్రభుత్వం అనుకోవడం ఏమిటని ప్రశ్నించారు. భారత ప్రభుత్వం రూపొందించిన శాసనం ప్రకారం పద్దెనిమిదేళ్లు నిండితే మేజర్ అవుతారు. పద్దెనిమిదేళ్లు నిండితే ముఖ్యమంత్రిని, ప్రధానమంత్రిని ఎన్నుకొనే విధంగా ఓటు హక్కు పొందుతున్నారు. అలాంటి పద్దెనిమిదేళ్లు నిండిన వాడిని చిన్న పిల్లాడు అని అతను చేసిన తప్పును సమర్థించడం ఏమిటి? అప్పలరాజు కొడుకు ఉద్దేశపూర్వకంగా ఆ ప్రమాదం చేసి ఉండకపోవచ్చు. అయితే పిల్లలను పద్ధతిగా పెంచాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉండదా? పిల్లలను బాధ్యతగా పెంచాలని సూచించాల్సిన స్థానంలో ఉన్న జగన్‌రెడ్డి... రాజకీయాలకోసం తప్పులను సమర్థించాలని అనుకోవడం క్షమార్హం కాదు.

**-తల్లిదండ్రుల బాధ్యత...**

ఇవాళ సమాజంలో బాధ్యతారహిత ధోరణులు పెరిగిపోతుండటం, తల్లిదండ్రులు పట్టించుకోకపోవడం వల్ల పిల్లలు చెడిపోవడాన్ని చూస్తున్నాం. ప్రస్తుతం రాజకీయ నాయకుల పిల్లలు, ధనవంతుల కుటుంబాలకు చెందినవారు బాధ్యతారహితంగా వ్యవహరించడం సర్వసాధారణం అయింది. నిన్నగాక మొన్న ఒక కేంద్రమంత్రి కుమారుడు పోక్సో కేసులో సందర్భాలలో ప్రమాదానికి కారణమైనవారు కూడా చనిపోతున్నారు.

# వర్షాలు కురియాలి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి.

-వర్షాల కోసం ధర్మపురి క్షేత్రంలో వరుణ యాగం

-ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి అడ్లూరి

హంసకలం వార్త

రాష్ట్రంలో వర్షాభావ నేపథ్యంలో వర్షాలు కురిసి రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీ రామలిం గేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం వరుణ యాగం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ వాతావరణ పరిస్థితుల్లో వచ్చిన మార్పుల కారణంగా ఈ ఏడాది వర్షాలు ఆలస్యం కావడంతో రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో సకాలంలో వర్షాలు కురియాలని ధర్మపురి క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు మంత్రి తెలిపారు.రాష్ట్ర ప్రజలు రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం అని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. వారి ఆలోచనలకు అనుగుణంగా ధర్మపురి క్షేత్రంలో వర్షాల కొరకు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఇందుకు సహకరించిన ఆలయ సిబ్బందికి అర్చకులకు



మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

# రాజకీయాలకు అతీతంగా ఎల్‌నినో సవాల్‌ను ఎదుర్కొందాం.

- ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు.

హంసకలం వార్త

ఎల్‌నినో ప్రభావం రాష్ట్రం ముందున్న పెద్ద సవాల్ అని, రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేసి రైతులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. కరీంనగర్‌లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా ఎల్‌నినో సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం తొలిసారిగా ముందస్తు ప్రణాళికతో సమగ్ర కార్యాచరణ చేపట్టిందన్నారు. జిల్లాల కలెక్టర్లు స్పష్టమైన యాక్షన్ ప్లాన్‌తో క్షేత్రస్థాయిలో పనిచేసి రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.రైతులను ఆదుకోవాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రతిపక్ష ఎమ్మెల్యేలు కూడా రాజకీయాలకు అతీతంగా ముందుకు వచ్చి రైతులు, ప్రజలను ఆదుకునే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. రాబోయే రోజుల్లో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ధైర్యం కల్పించే విధంగా ప్రభుత్వ యంత్రాంగం పనిచేయాలని మంత్రి సూచించారు. ప్రపంచ దేశాలతోపాటు అనేక రాష్ట్రాలు కూడా ఇదే విపత్కర పరిస్థితిని ఎదుర్కొంటున్నాయని పేర్కొన్న శ్రీధర్ బాబు, వర్షపాతం తగ్గడం, భూగర్భ జలాలు క్షీణిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం రైతులు, ప్రజలకు అండగా



నిలుస్తుందని స్పష్టం చేశారు. సంక్షోభ నివారణ చర్యలను నిరంతరం కొనసాగిస్తూ, ప్రజలకు ఉపశమనం కలిగించే ప్రతి చర్యను ప్రభుత్వం చేపడుతుందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.

# కాలం మారింది బస్సులో బోర్డు తిరగబడింది

-ఉచితబస్సు పథకంఅమలు లోకి వచ్చాక ఆర్టీసీబస్సు ప్రయాణాలలో సిత్రాలు!

-పురుషులకు కేటాయించిన సీట్లలో వారినే కూర్చోనివ్వాలంటూ కొత్త బోర్డులు

హంసకలం వార్త

మహాలక్ష్మి ఉచిత బస్సు పథకం తర్వాత టీజీఎస్ ఆర్టీసీ బస్సుల్లో పురుషుల కోసం కేటాయించిన సీట్లలో వారినే కూర్చోనివ్వాలంటూ కొత్త బోర్డులు ఏర్పాటు చేయడం చర్చనీయాంశమైంది కాలం మారింది అంటే ఏమిటో చూడాలంటే దక్షిణాది రాష్ట్రాలలో ముఖ్యంగా తెలంగాణ ఆర్టీసీ బస్సులను ఎక్కాల్సిందే. గతంలో ఆర్టీసీ బస్సులలో స్త్రీలను గౌరవించడం మన సాంప్రదాయం వారికి కేటాయించిన సీట్లలో వారినే కూర్చొనిద్దాం అన్న బోర్డులు ఏర్పాటు చేయడం అందరికి తెలిసిందే. అయితే తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి ఆర్టీసీ ఉచిత బస్సు పథకం దెబ్బకు సీన్ రివర్సైంది. ఇప్పుడు బస్సులలో పురుషులను గౌరవించడం మన సాంప్రదాయం వారికి కేటాయించిన సీట్లలో వారిని కూర్చోనిద్దాం బోర్డులు కనిపిస్తున్నాయి. ఈ బోర్డులను చూసిన ప్రయాణికులు ముఖ్యంగా పురుషులు అశ్చర్యానికి గురవుతున్నారు నిజానికి మహాలక్ష్మి ఆర్టీసీ ఉచిత పథకం అమలులోకి వచ్చాక ఆర్టీసీ బస్సు ప్రయాణాలలోఅనేక సిత్రాలు వెలుగుచూ స్తున్నాయి. బస్సులలో మహిళా ప్రయాణికుల సంఖ్య పెరిగిపోవడంతో సిగపట్లు సైతం పెరిగిపోతున్నాయి. బస్సులో అధిక శాతం సీట్లలో మహిళలే కనిపిస్తున్నారు. తమకు కేటాయించిన సీట్లలో తమను కూర్చోనివ్వాలంటూ పురుషులు మహిళలను ప్రాధేయపడాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. గట్టిగా తమ కోటా సీట్ల కోసం అడిగిన పురుష ప్రయాణికులతో మహిళలు వాగ్వివాదాలకు దిగుతున్న ఘటనలు కూడా పెరిగిపోతున్నాయి. దీంతో ఆర్టీసీ బస్సు ఎక్కాలంటేనే పురుష ప్రయాణికులు జడుసుకునే పరిస్థితి నెలకొంది. అయితే సంస్థకు తక్షణ ఆదాయం రావాలంటే పురుష ప్రయాణికులే ఆర్టీసీకి పెద్ద దిక్కుగా మారారు. ఈ వాస్తవాన్ని గుర్తించిన తెలంగాణ ఆర్టీసీ సంస్థ కాలానుగుణంగా వచ్చిన కఠిన వాస్తవాలను గుర్తించి సంస్థ బస్సులకు పురుష ప్రయాణికులకు దూరం




కాకుండా దిద్దుబాటు చర్యలు చేపట్టింది. అందులో భాగంగా పురుషులను గౌరవి ంచడం మన సాంప్రదాయం..వారికి కేటాయించిన సీట్లలో వారిని కూర్చోనిద్దాం అంటూ బోర్డులు ఏర్పాటు చేస్తుంది. ఈ నిర్ణయంతోనైన తమ బస్సుల్లో పురుష ప్రయాణికులు ఆత్మగౌరవంతో ప్రయా ణిస్తారని ఆర్టీసీ భావిస్తుంది.

# జిల్లాలలో నెలకొన్న సమస్యలపై ఉమ్మడి జిల్లా సమీక్షలో చర్చించాలి

-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

హంసకలం వార్త

రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్న ఉమ్మడి జిల్లాల సమీక్షలో చర్చించి పరిష్కార మార్గాలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందిం చుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. హైదరాబాద్ నుండి ఉన్నతాధి కారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు,ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ...ప్రస్తుతం నెలకొన్న ఎల్ నినో ప్రభావంతో వ్యవసాయ రంగంతో పాటు త్రాగునీరు,వాతావరణం,ప్రజల ఆరోగ్యంపై ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ క్రమంలో రాబోవు రోజులలో త్రాగునీరు, ప్రత్యామ్నాయ, ఆరుతడి పంటల సాగు,విద్యుత్ సరఫరా,పారిశుధ్యం, సీజనల్ వ్యాధుల నియంత్రణ అంశాలపై చర్చించి సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని తెలిపారు. వరి సాగుకు బదులుగా ఆదాయాన్ని పెంపొందించే ఆరుతడి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని,ఆ దిశగా చేపట్టవలసిన చర్యలపై సమీక్షలో చర్చించాలని తెలిపారు. ప్రజారోగ్య రక్షణలో భాగంగా సీజనల్ వ్యాధుల నియంత్రణ,ప్రజలకు అందించవలసిన వైద్య సేవలపై సమీక్షించాలని తెలిపారు. రిజర్వాయర్లు నీటి నిల్వ,సమగ్ర సరఫరా అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. జిల్లా స్థాయి సమీక్ష సమావేశానికి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన సమగ్ర ప్రగతి నివేదికలతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ జిల్లా స్థాయి అధికారులతో మాట్లాడుతూ... ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించి ఈ నెల 20న ఉట్నూర్ లోని పి.ఎం.ఆర్.సి.సమావేశ మందిరంలో ఉమ్మడి జిల్లా మంత్రి, రాష్ట్ర ఆబ్కారీ మద్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నిర్వహించనున్న సమీక్ష సమావేశానికి అన్ని శాఖల అధికారులు తమ శాఖల




వారీగా తాజా ప్రగతి నివేదికలను యుద్ధ ప్రాతిపదికన సిద్ధం చేసి,పూర్తి సమాచారంతో సమర్పించాలని తెలిపారు. ఎల్ నినో ప్రభావంతో జిల్లాలో ఏర్పడనున్న పరిస్థితులపై సమీక్ష సమావేశంలో చర్చించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తీసుకోవలసిన చర్యలపై కార్యాచరణ రూపొందించడం జరుగు తుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు,జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నరేందర్ రాథోడ్,ముఖ్య ప్రణాళిక అధికారి పాపయ్య,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక “బోనం

హంసకలం వార్త

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మహత్తర పండుగ బోనాలు అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. నగరంలోని కోటగల్లిలో గల కట్ట మైసమ్మ ఆలయం, నాందేవ్ వాడ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల పండుగలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఆషాఢ మాసం తెలంగాణకు ప్రత్యేక మాసం అన్నారు. గ్రామ దేవతలకు పూజిస్తూ.. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడి పశువులు ఆరోగ్యంగా ఉండాలని కొలిచే పండగ అన్నారు. బోనాలు కేవలం పండుగ మాత్రమే కాదని, ఇది మన పూర్వీకుల సంప్రదాయాన్ని.. గ్రామదేవతల పట్ల ఉన్న విశ్వాసాన్ని తరతరాలకు అందించే ఆధ్యాత్మిక వేడుక అన్నారు. బోనం అంటే అమ్మవారికి సమర్పించే నైవేద్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళలు పాలు, బెల్లంతో వండిన అన్నాన్ని.. కొత్త కుండలో పెట్టి, వేపాకులు, పసుపు, కుంకుమలతో అలంకరించి తలపై మోసుకుంటూ అమ్మవారికి సమర్పిస్తారన్నారు. పోతురాజుల నృత్యాలు, ఘటం ఊరేగింపులు, రంగం వంటి సంప్రదాయాలు పండుగకు మరింత వైభవాన్ని తీసుకువస్తాయన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు



చింతకాయల రాజేందర్, జ్యోతి మురళి, బంటు ప్రీతి ప్రవీణ్, కోటగల్లి మైసమ్మ ఆలయ ప్రతినిధులు దేవేందర్, గౌడ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## కరోనా పరిస్థితుల స్ఫూర్తితో ఎల్‌నినోను అధిగమిద్దాం.

-ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.

హంసకలం వార్త



కరోనా మహమ్మారి సమయంలో అందరూ సమిష్టిగా పనిచేసి సంక్షోభాన్ని అధిగమించినట్లే, ఇప్పుడు ఎల్‌నినో కారణంగా ఏర్పడుతున్న విపత్కర పరిస్థితులను కూడా సమన్వయంతో ఎదుర్కోవాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఉమ్మడి జిల్లా ఎల్‌నినో సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా కలెక్టర్లు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులు, ప్రజలను కాపాడడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రతి శాఖ అప్రమత్తంగా పనిచేయాలని, ప్రజల్లో ధైర్యం నింపాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం రైతులు, ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని, ఎదురయ్యే ప్రతి సమస్యను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. సమష్టిగా పనిచేస్తే ఏ విపత్తునైనా అధిగమించగలం. రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టాలి. ప్రభుత్వం ప్రతి అడుగులోనూ రైతులకు అండగా ఉంటుందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.

## వర్షపు నీటి ప్రతి చుక్కను ఒడిసిపట్టాలి.

- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.

హంసకలం వార్త




ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఇంకుడు గుంతల నిర్మాణాన్ని ఉద్యమంలా చేపట్టాలని, ఇంటి నిర్మాణ అనుమతులు ఇచ్చే సమయంలో రైన్‌వాటర్ హార్వెస్టింగ్, ఇంకుడు గుంతల నిర్మాణాన్ని తప్పనిసరి (మాండేటరీ) చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు సూచించారు.కరీంనగర్ కలెక్టరేట్‌లో జరిగిన ఉమ్మడి జిల్లా ఎల్‌నినో సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఇదే సరైన సమయమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకుని ప్రజలందరూ ఇంకుడు గుంతలు నిర్మించేలా యుద్ధ ప్రాతిపదికన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. వర్షపు నీటి ప్రతి చుక్కను భూమిలోకి పంపించేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, దీనిని ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి ఉమ్మడి గొంతుకతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు ఆరుతడి, తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలని మంత్రి కోరారు. ప్రకృతి విపత్తును సమిష్టిగా ఎదుర్కోవాలంటే ప్రజల సహకారం అత్యంత అవసరమన్నారు. ప్రకృతి విపత్తును ఎవరూ ఒంటరిగా ఎదుర్కోలేరని, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు కలిసికట్టుగా కదిలితేనే ఎల్‌నినో సవాల్‌ను అధిగమించగలమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## దేశంలో కరోనా! మళ్లీ కలకలం పలు రాష్ట్రాల్లో కేసులు

-తెలుగు రాష్ట్రాల్లోనూ కరోనా ఏపీలో 16 కేసులు

హంసకలం వార్త



దేశంలో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్న నేపథ్యంలో కొత్తగా ఒమిక్రాన్ .5 వేరియంట్‌పై ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది.

జూలై 1 నుంచి దేశవ్యాప్తంగా వందల సంఖ్యలో కేసులు నమోదవగా, కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో అధిక కేసులు గుర్తించారు. ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు జిల్లాల్లో మొత్తం 16 కేసులు నమోదవగా, కొన్ని నమూనాల్లో ఒమిక్రాన్ .5 వేరియంట్‌ను గుర్తించినట్లు అధికారులు తెలిపారు.

-దేశంలో కరోనా మళ్లీ కలకలం పలు రాష్ట్రాల్లో కేసులు

దేశంలో కరోనా మళ్లీ కలకలం రేపుతోంది. పలు రాష్ట్రాల్లో కేసులు పెరుగుతుండటం కలవరపాటుకు గురిచేస్తోంది. జూలై 1 నుంచి దేశంలో 339 కరోనా కేసులు నమోదవడం షాకిస్తోంది. ప్రత్యేకించి కేరళలో కరోనా వ్యాప్తి క్రమంగా పెరుగుతోంది. ఒక్క కేరళలోనే ఇప్పటివరకు 115 కరోనా కేసులు నమోదు అవగా కర్ణాటకలో 64, మహారాష్ట్రలో 43, తమిళనాడులో 39, అండమాన్‌లో 18, ఢిల్లీలో 18, రాజస్థాన్‌లో 12 కేసులతో పాటు మరికొన్ని రాష్ట్రాల్లోనూ కరోనా కేసులు నమోదు అవుతున్నట్టు కేంద్ర ఆరోగ్య శాఖ ప్రకటించడం ఆందోళన కలిగిస్తోంది. ఇక కొత్తగా విజృంభిస్తున్న కరోనా వేరియంట్‌ను ఒమిక్రాన్ -5గా అధికారులు గుర్తించారు.

-తెలుగు రాష్ట్రాల్లోనూ కరోనా ఏపీలో 16 కేసులు

తెలుగు రాష్ట్రాల్లోనూ కరోనా రీ-ఎంట్రీ ప్రజలను వణికిస్తోంది. ప్రధానంగా ఏపీలో కరోనా కేసులు పెరుగుతున్నాయి. నాలుగు జిల్లాల్లో ఇప్పటివరకు 16 కరోనా కేసులు నమోదు అవడం భయపెడుతోంది. నెల్లూరు, కృష్ణా, ఎన్టీఆర్, కడప జిల్లాల్లో కరోనా కేసులు నమోదు అయ్యాయి. రీసెంట్‌గా నెల్లూరు జిల్లాలో 3 ఏళ్ల బాలుడికి, ఎన్టీఆర్ జిల్లాలో 13 ఏళ్ల బాలికకు వైద్య పరీక్షల్లో కరోనా పాజిటివ్‌గా తేలింది. నెల్లూరు జిల్లా నిడిగుంటపాళెంకు చెందిన బాలుడికి క్యాన్సర్ చికిత్స కోసం కుటుంబసభ్యులు ఈ నెల 13న పుదుచ్చేరికి తీసుకువెళ్లారు. అక్కడి వైద్యులు బాలుడికి కరోనా పరీక్షలు చేయగా పాజిటివ్ వచ్చింది. దీంతో నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు బాలుడి ఫ్యామిలీతోపాటు సమీప బంధువులకు కరోనా పరీక్షలు నిర్వహించారు. అయితే వారందరికీ నెగిటివ్ వచ్చింది

## మిడిల్ ఈస్ట్‌లో యుద్ధం మరింత విస్తరణ...!

-హోర్ముజ్ జలసంధి వద్ద ఉద్రిక్తతలు తీవ్రం

హంసకలం వార్త



మిడిల్ ఈస్ట్‌లో కొనసాగుతున్న యుద్ధం ఇప్పుడు సముద్ర ప్రాంతాలకు విస్తరించడంతో అంతర్జాతీయ ఆందోళనలు మరింత పెరిగాయి. ప్రపంచ ఇంధన రవాణాలో అత్యంత కీలకమైన మార్గమైన హోర్ముజ్ జలసంధి పరిసరాల్లో ఇరాన్ క్షిపణి,డ్రోన్ కార్యకలాపాలను ముమ్మరం చేయడంతో పరిస్థితులు అత్యంత ఉద్రిక్తంగా మారాయి.ఈ పరిణామాలతో ప్రపంచ వాణిజ్యం, చమురు సరఫరా,అంతర్జాతీయ భద్రతపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.తాజా పరిణామాల్లో ఇరాన్ గల్ఫ్ ప్రాంతంలోని అమెరికా సైనిక స్థావరాలు,మిత్రదేశాలపై క్షిపణులు,డ్రోన్లతో దాడులు కొనసాగిస్తోందని అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది.కువైట్, బహ్రెయిన్,జోర్డాన్ వంటి దేశాలు తమ వైమానిక రక్షణ వ్యవస్థలను అప్రమత్తం చేయగా,పలు క్షిపణులను మధ్యలోనే అడ్డుకున్నట్లు సమాచారం. అమెరికా కూడా ఇరాన్ సైనిక లక్ష్యాలపై వరుస వైమానిక దాడులు కొనసాగిస్తోంది.హోర్ముజ్ జలసంధి ప్రపంచ చమురు రవాణాలో కీలక కేంద్రంగా ఉండటంతో అక్కడ ఉద్రిక్తతలు పెరగడం అంతర్జాతీయ మార్కెట్లను కుదిపేస్తోంది.వాణిజ్య నౌకలపై దాడుల నేపథ్యంలో నౌకాయాన సంస్థలు అప్రమత్తమయ్యాయి.ఈ పరిణామాల ప్రభావంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు (క్రూడ్ ఆయిల్) ధరలు పెరుగుతున్నాయి.యుద్ధం తగ్గే సూచనలు కనిపించకపోవడంతో మిడిల్ ఈస్ట్ ప్రాంతం మరింత అస్థిరతలోకి వెళ్లే ప్రమాదం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.ఈ సంక్షోభం దీర్ఘకాలం కొనసాగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ,ఇంధన సరఫరా,సముద్ర వాణిజ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు

## ఎల్‌నినో ఎఫెక్ట్..మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీకి కేంద్రం నిర్ణయం

హంసకలం వార్త



దేశంలో ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందని అంచనా వేస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.ఆహార భద్రత దృష్ట్యా అర్హులైన రేషన్ కార్డుదారులకు మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయాలని నిర్ణయించింది.ఈ నిర్ణయం ప్రకారం ఆగస్టు,సెప్టెంబర్, అక్టోబర్ నెలలకు సంబంధించిన బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయనున్నారు.దీనికి సంబంధించిన మార్గదర్శకాలను కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వాలకు పంపించింది.కేంద్ర ఆదేశాల మేరకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖలు పంపిణీ ఏర్పాట్లను వేగవంతం చేస్తున్నాయి. తెలంగాణలో కూడా ఆగస్టు 1 నుంచి మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఫెయిర్ ప్రైస్ దుకాణాల ద్వారా సకాలంలో బియ్యం అందించేలా కార్యాచరణ రూపొందిస్తున్నారు.వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని ఆహార ధాన్యాల లభ్యతకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గే పరిస్థితుల్లో పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఈ నిర్ణయం కొంత ఊరటనివ్వనుంది.రేషన్ దుకాణాల నిర్వాహకులు బియ్యం నిల్వలు, పంపిణీ ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని,లబ్ధిదారులు నిర్ణీత తేదీల్లో తమ రేషన్‌ను తీసుకోవాలని పౌర సరఫరాల శాఖ సూచించింది. అయితే,రాష్ట్రాల వారీగా పంపిణీ విధానం, పరిమాణంలో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా స్వల్ప మార్పులు ఉండే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.దీంతో లక్షలాది రేషన్ కార్డుదారులు ఒకేసారి మూడు నెలల బియ్యాన్ని పొందనున్నారు.

## రాష్ట్రంలో అన్ని రిజర్వాయర్లలో డెడ్ స్టోరేజ్...!

-తాగునీటికే కష్టకాలం వచ్చే అవకాశం కనిపిస్తుంది

-రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హంసకలం వార్త




తెలంగాణలో ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తీవ్రంగా తగ్గిపోవడంతో రాష్ట్రంలోని ప్రధాన రిజర్వాయర్లలో నీటి నిల్వలు ఆందోళనకర స్థాయికి చేరాయని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ప్రస్తుతం దాదాపు అన్ని ప్రధాన జలాశయాల్లో డెడ్ స్టోరేజ్ మాత్రమే మిగిలి ఉందని,పరిస్థితి ఇలాగే కొనసాగితే తాగునీటి సరఫరాపై కూడా తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరించారు.వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలని మంత్రి సూచించారు. ముఖ్యంగా అధిక నీరు అవసరమయ్యే పంటలకు బదులుగా ఆరుతడి,తక్కువ నీటితో సాగు చేయగల పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ప్రతి నీటి బొట్టును పొదుపుగా వినియోగించాలని,తాగునీటి అవసరాలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని నీటి నిల్వలు, వర్షపాతం పరిస్థితిని ప్రభుత్వం నిరంతరం సమీక్షిస్తోందని, అవసరమైన ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొ నేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలు కూడా నీటి వినియోగంలో మితవ్యయం పాటించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.

## రైతులంతా ఏకమై ఒకే నిర్ణయంతో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

-వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం

-ఎల్ నినో ప్రభావాన్ని సమిష్టిగా ఎదుర్కొందాం

-రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ,కర్మాగార,గనుల భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక స్వామి

హంసకలం వార్త



రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావాన్ని సమిష్టిగా ఎదుర్కొందామని,రైతులంతా ఏకమై ఒకే నిర్ణయంతో వరి మినహా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ, కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు.ఆదివారం జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో గల మైనారిటీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ,మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్,మున్సిపల్ చైర్ పర్సన్ పెద్దింటి పద్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ కుమార్ తివారి,వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ...రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు వరి సాగు మినహా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని తెలిపారు. ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో ఇప్పటివరకు 40 శాతం మాత్రమే వర్షపాతం నమోదు అయిందని,రాబోవు 3 నెలల లో కూడా ఈ పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని,ఇది ఒక ప్రకృతి విపత్తు లాంటిదని తెలిపారు. సాగునీరు,త్రాగునీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని,ఈ కారణంగా ఈసారి నీటి లభ్యతలో లోటు ఉండడంతో వరి సాగులో నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని తెలిపారు.నీటి ఇబ్బంది కారణంగా రైతులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి లబ్ధి పొందాలని,ఒకే నిర్ణయంతో ఈ సీజన్ లో వరి సాగు చేయవద్దని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. .ఎల్ నినో ప్రభావంతో రాబోవు ఆగస్టు,సెప్టెంబర్,అక్టోబర్ నెలలో లోటు వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందని,నవంబర్ నెలలో వర్షం కురిసే అవకాశం ఉన్నా పంట నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని తెలిపారు.భూగర్భ జలం తక్కువగా ఉందని, రైతులు ఆరుతడి పంటల వైపు దృష్టి సారించాలని, పప్పుధాన్యాలు, పత్తి, కూరగాయలు, ఆయిల్ పామ్ వంటి నీరు తక్కువ అవసరం ఉన్న పంటలు సాగు చేయాలని,అవసరమైన రాయితీ విత్తనాలు, ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.తక్కువ సమయంలో పంట చేతికి వచ్చే తక్కువ నీటి అవసరం ఉన్న పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని, వ్యవసాయ విస్తరణ అధికారులు తమ పరిధిలోని గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు వివరించడం జరుగుతుందని తెలిపారు.మండలాలు,గ్రామాల వారీగా సమావేశాలు నిర్వహించి ఆదాయం వచ్చే పంటలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,వరి సాగు కారణంగా నష్టం వచ్చే అవకాశం ఉందని తెలిపారు.భూసార పరీక్షలు నిర్వహించి కార్డులు అందించడం జరుగుతుందని, పంట సాగుకు అనుగుణంగా యూరియా అందించడం జరుగుతుందని తెలిపారు.జూన్ మాసంలో రైతు భరోసా అందించడం జరిగిందని,రైతులు మార్కెట్ లో డిమాండ్ ఉన్న ఆదాయం వచ్చే పంటలు సాగు చేసి లబ్ధి పొందాలని తెలిపారు.

-చెన్నూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం

చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులో కొత్తగూడెం జంక్షన్ నుండి రావిచెట్టు పెద్ద చెరువు)జంక్షన్ వరకు 1 కోటి 40 లక్షల రూపాయల డి.ఎం.ఎఫ్.టి. నిధులతో నిర్మించిన బైపాస్ సి.సి.రోడ్డును జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్,చైర్ పర్సన్,మార్కెట్ కమిటీ చైర్మన్ లతో కలిసి రాష్ట్రమంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...చెన్నూర్ నియోజకవర్గంలో ప్రజల సౌకర్యార్థం రహదారులు, మురుగునీటి వ్యవస్థ, అంతర్గత రహదారుల నిర్మాణం చేపట్టి పనులు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.పనులు ఉన్న ప్రాంతాలలో పనులను గుర్తించి, మంజూరు చేసి, పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.చెన్నూర్ మున్సిపల్ పరిధిలో చేపట్టిన రహదారి విస్తరణ పనులకు వ్యాపారస్తులు స్వచ్ఛందంగా సహక రించడం అభినందనీయమని,పట్టణ అభివృద్ధిలో పాలు పంచుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు.6 కోట్ల 50 లక్షల రూపాయల పుష్కరాల నిధులు మంజూరు చేసి రహదారి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.1 కోటి 20 లక్షల రూపాయల డి.ఎం.ఎఫ్.టి. నిధులతో 20 షాపులను నిర్మించి నిరుపేద అర్హులైన వ్యాపారస్తులకు కేటాయించడం జరుగుతుందని,రోడ్డు విస్తరణలో భూమి కోల్పోయిన నిజమైన వ్యాపారస్తులకు 50 మందికి షాపులు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.పట్టణంలోని శివాలయం ప్రాంతాన్ని అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్ది చెన్నూర్ పట్టణానికి బహుమతిగా ఇచ్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని వార్డులలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా అంతర్గత రహదారులను పూర్తిస్థాయిలో నిర్మించడం జరుగుతుందని తెలిపారు.సంక్షేమ సతి గృహాలలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించే దిశగా అధికారుల సమన్వ యంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...బైపాస్ రోడ్డు నిర్మాణంతో చెన్నూర్ పట్టణంలో ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని తెలిపారు.సి.సి.రోడ్లు, మురుగునీటి వ్యవస్థ అభివృద్ధి,త్రాగునీరు,సోలార్ లైటింగ్ సిస్టం ఏర్పాటు పనులను వేగంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.చెన్నూర్ పట్టణంలో చేపట్టిన వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని,ప్రజలకు వేగవం తమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చేప ట్టిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులు తుది దశకు చేరుకున్నాయని,పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రజలకు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అనంతరం చెన్నూర్ పట్టణంలోని మైనారిటీ బాలుర సంక్షేమ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ... మధ్యాహ్న భోజనం, విద్యాబోధన, పారిశుధ్యం ఇతర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వర్షాకాలం దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## చివ్వెంల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ నరసింహ

-అసాంఘిక చర్యలపై ఉక్కుపాదం

-మహిళలు,బాలల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

-రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలి

హంసకలం వార్త




సూర్యాపేట జిల్లా చివ్వెంల పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ కె.నరసింహ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.స్టేషన్ సిబ్బంది పనితీరు, విధుల నిర్వహణ, గ్రామాల రికార్డులు,కేసుల నమోదు,దర్యాప్తు పురోగతి, ఫిర్యాదుల పరిష్కార విధానాన్ని పరిశీలించి సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ ప్రజలకు పారదర్శకమైన,మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. సైబర్ మోసాలకు గురైన బాధితులకు న్యాయం జరిగేలా, పోగొట్టుకున్న నగదు త్వరగా తిరిగి అందేలా వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళలు,బాలల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని,వారి ఫిర్యాదులపై వేగంగా స్పందించి అండగా నిలవాలని తెలిపారు. జాతీయ రహదారి-65 చివ్వెంల మండలం మీదుగా వెళ్లే నేపథ్యంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని ఆదేశించారు.అలాగే మండల పరిధిలో అక్రమ రవాణాపై నిరంతర నిఘా ఉంచాలని, అసాంఘిక కార్యకలాపాలను ఉక్కు పాదంతో అణచివేయాలని,శాంతిభద్రతలకు విఘాతం కలిగించే నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.పాత నేరస్థులు, నిందితులను చట్టప్రకారం బైండోవర్ చేయాలని ఆదేశించారు.ఈ తనిఖీలో సూర్యాపేట డివిజన్ డీఎస్పీ ప్రసన్న కుమార్,సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్,చివ్వెంల ఎస్ఐ మహేష్‌తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర కాలనీలో వైభవంగా పోచమ్మ తల్లి బోనాల జాతర

-అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

హంసకలం వార్త

కరీంనగర్ నగరంలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో శ్రీ వెంకటేశ్వర కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శ్రీ పోచమ్మ తల్లి బోనాల జాతర మహోత్సవంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న మేయర్‌కు ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. అనంతరం మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యంతో పాటు ఐక్యతను పెంపొందిస్తుందని అన్నారు. ప్రతి సంవత్సరం భక్తి శ్రద్ధలతో ఈ వేడుకలను నిర్వహిస్తున్న శ్రీ వెంకటేశ్వర కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. అమ్మవారి కృపాకటా క్షాలతో కరీంనగర్ నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారో గ్యాలు, ఐశ్వర్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. నగరంలోని అన్ని కాలనీల్లో ఇలాంటి సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో 12వ డివిజన్ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ వేణు శ్రీ వెంకటేశ్వర కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు, భక్తులు, కాలనీ పెద్దలు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కొత్తగూడెం-పాల్వంచ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

-మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
-రూ.14 కోట్లతో దమ్మపేట-పాల్వంచ నాలుగు లేన్ల రహదారి విస్తరణకు శంకుస్థాపన
-రూ.50 లక్షలతో సీసీ రోడ్డు,మరో రూ.50 లక్షలతో సెంట్రల్ లైటింగ్-డివైడర్ పనుల ప్రారంభం
-పాల్వంచ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం జీవో--76పై త్వరలో స్పష్టత
-కాలుష్యరహిత పరిశ్రమలు,విమానాశయం, ఎల్‌నినో నేపథ్యంలో రైతులకు ప్రత్యేక కార్యాచరణ

హంసకలం వార్త

కొత్తగూడెం-పాల్వంచ ప్రాంత సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారం మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.ప్రజల సంక్షేమంతో పాటు మౌలిక వసతుల అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం వేగంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు .ఆదివారం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దమ్మపేట-పాల్వంచ ప్రధాన రహదారిపై జిల్లా ఖనిజ ఫౌండేషన్ ట్రస్ట్ (డీఎంఎఫ్‌టీఈ) నిధులతో రూ.14 కోట్ల వ్యయంతో సుమారు రెండున్నర కిలోమీటర్ల మేర రెండు లేన్ల రహదారిని నాలుగు లేన్లుగా విస్తరించే పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి శంకుస్థాపన చేశారు.అనంతరం మంచికంటి నగర్ హర్ష టౌన్‌షిప్‌లోని ఎస్‌కేటీ అపార్ట్‌మెంట్ నుంచి ప్రధాన రహదారి వరకు రూ.50 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు,అలాగే కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్ నుంచి గోదుమవాగు వరకు రూ.50 లక్షలతో సెంట్రల్ లైటింగ్,డివైడర్ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.

-భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

పాల్వంచ ప్రాంతంలో భూ,రిజిస్ట్రేషన్ సమస్యలు ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్న మంత్రి,ఇప్పటికే కొన్ని సర్వేలు పూర్తయ్యాయని తెలిపారు.మిగిలిన సర్వేలను త్వరితగతిన పూర్తి చేసి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని చెప్పారు.సింగరేణి పరివాహక ప్రాంతాలకు సంబంధించిన జీవో--76 అంశాన్ని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని,త్వరలో దీనిపై స్పష్టత ఇస్తామని వెల్లడించారు.

-పరిశ్రమలు-విమానాశయానికి ప్రాధాన్యం

పాల్వంచ పారిశ్రామిక ప్రాధాన్యతను మరింత పెంచేందుకు కాలుష్యరహిత పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మంత్రి తెలిపారు.కొత్తగూడెం పరిసర ప్రాంతంలో విమానాశయం ఏర్పాటు దిశగా కూడా ప్రభుత్వం చర్యలు కొనసాగిస్తోందన్నారు.

-ఎల్‌నినోపై రైతులకు సూచనలు

ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు ప్రత్యామ్నాయ,మెట్ట పంటల సాగుపై దృష్టి సారించాలని మంత్రి సూచించారు.వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు చేపడితే నష్టాలను తగ్గించుకోవచ్చని,రైతులకు గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

-సంక్షేమ పథకాల అమలుపై హామీ

రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో కూడుకున్నప్పటికీ సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం వెనుకడుగు వేయదని మంత్రి స్పష్టం చేశారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,కొత్త రేషన్ కార్డుల జారీ వంటి హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు.ఇందిరమ్మ గృహాల పథకం కింద తొలి విడతలో 4.50 లక్షల ఇళ్లు,రెండో విడతలో 2.50 లక్షల ఇళ్లు,హైదరాబాద్‌కు అదనంగా మరో లక్ష ఇళ్లతో కలిపి మొత్తం 8 లక్షల ఇళ్లకు ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు.ఇప్పటికే లక్షన్నర ఇళ్లు పూర్తయ్యాయని, మరో రెండు లక్షల ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు.విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ,గురుకుల,ఆశ్రమ విద్యాసంస్థల్లో డైట్ ఛార్జీలు



పెంచడంతో పాటు రాష్ట్రంలో సుమారు 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను పారదర్శకంగా భర్తీ చేసినట్లు పేర్కొన్నారు.

-మున్సిపల్ కార్పొరేషన్ పేరు మార్పుపై ప్రతిపాదన

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ కొత్తగూడెం-పాల్వంచ బైపాస్, యూనివర్సిటీ అభివృద్ధి, అంతర్జాతీయ స్థాయి స్టేడియం, పాల్వంచలో 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రం,మెడికల్ కాలేజీ, ఎస్పీ కార్యాలయం వంటి కీలక ప్రాజెక్టులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు.కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పేరును “కొత్తగూడెం-పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్’ ’గా మార్చే ప్రతిపాదనను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని తెలిపారు.

-జిల్లా యంత్రాంగం అప్రమత్తం

జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు వ్యవసాయ, ఉద్యాన,పశుసంవర్ధక శాఖల సమన్వయంతో ముందస్తు కార్యాచరణ చేపట్టామని తెలిపారు.రైతులకు ప్రత్యామ్నాయ పంటలు,మెట్ట పంటల సాగుపై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా అన్ని శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్,డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన,ఆర్డీవో మధు, ప్రజాప్రతినిధులు,జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు,స్థానిక నాయకులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ ఎందుకు రాదు?

-అభివృద్ధి అంటే అందరికీ చేరినప్పుడేదానికి అర్థం
-శివ నాయక్ జిల్లా అధ్యక్షుడు, లంబాడి విద్యార్థి సేన సూర్యాపేట జిల్లా

హంసకలం వార్త

దేశం వేగవంతమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది. బుల్లెట్ ట్రైన్ వంటి హైస్పీడ్ రైలు ప్రాజెక్టులు భారత ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపునిస్తున్నాయి. అయితే ఈ అభివృద్ధి ఫలాలు దేశంలోని ప్రతి ప్రాంతానికీ సమానంగా చేరుతున్నాయా అనే ప్రశ్న నేడు మరింత ప్రాధాన్యత సంతరించుకుంది.తెలంగాణలో భౌగోళిక, వాణిజ్య, విద్యా, వైద్య రంగాల్లో కీలక స్థానాన్ని సంపాదించిన సూర్యాపేట జిల్లా ఇప్పటికీ ప్రత్యక్ష రైల్వే సౌకర్యం కోసం ఎదురు చూస్తుండటం ఆందోళన కలిగించే విషయం. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎన్నో ప్రభుత్వాలు మారినా, అనేక రైల్వే బడ్జెట్లు ప్రవేశపెట్టినా, సూర్యాపేట ప్రజల రైల్వే కల మాత్రం నెరవేరలేదు. హైదరాబాద్--విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-65) దేశంలో అత్యంత రద్దీగా ఉండే రహదారుల్లో ఒకటి. ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణికులు, వేలాది వాహనాలు ఈ మార్గాన్ని వినియోగిస్తున్నాయి. పెరుగుతున్న ట్రాఫిక్, తరచూ జరిగే రోడ్డు ప్రమాదాలు, అధిక ప్రయాణ సమయం వంటి సమస్యలు ప్రత్యామ్నాయ వేగవంతమైన రవాణా వ్యవస్థ అవసరాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయి.సూర్యాపేట కేవలం ఒక జిల్లా మాత్రమే కాదు. ఇది తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను అనుసంధానించే ప్రధాన ద్వారం. పరిశ్రమలు, వ్యవసాయ మార్కెట్లు, విద్యాసంస్థలు, కార్పొరేట్ ఆసుపత్రులు, వ్యాపార కేంద్రాలు, జాతీయ రహదారి వంటి అనేక కీలక అంశాలు ఒకేచోట ఉన్న అభివృద్ధి కేంద్రం. ఇలాంటి ప్రాంతాన్ని భవిష్యత్ రైల్వే ప్రణాళికల్లో విస్మరించడం సమతుల అభివృద్ధి లక్ష్యానికి ఎంతవరకు అనుకూలమో సంబంధిత అధికారులు, విధాన నిర్ణేతలు ఆలోచించాల్సిన అవసరం ఉంది.బుల్లెట్ ట్రైన్ మార్గాల ఎంపిక సాంకేతిక, ఆర్థిక, పర్యావరణ ప్రమాణాల ఆధారంగా జరుగుతుందని అందరికీ తెలిసిందే. అయితే ప్రజల అవసరాలు, ప్రయాణికుల సాంద్రత, భవిష్యత్ పట్టణాభివృద్ధి, ప్రాంతీయ సమానత్వం వంటి అంశాలను కూడా సమానంగా పరిగణనలోకి తీసుకోవాలి.మా విజ్ఞప్తి ఏ ప్రాంత అభివృద్ధిని వ్యతిరేకించడం కాదు. ఇతర జిల్లాలకు వచ్చే అవకాశాలను అడ్డుకోవాలన్న ఉద్దేశం అసలు లేదు. కానీ సూర్యాపేట వంటి వ్యూహాత్మక ప్రాధాన్యం కలిగిన జిల్లాకు కూడా సమాన అవకాశాలు కల్పించాలని మాత్రమే కోరుతున్నాం.ఈ అంశాన్ని రాజకీయాలకు అతీతంగా ప్రజా ప్రయోజనాల దృష్టితో పరిశీలించాలి. ప్రజాప్రతినిధులు, రైల్వే శాఖ, ప్రణాళికా సంస్థలు, రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు కలిసి సూర్యాపేట ప్రజల అభిప్రాయాన్ని వినాలి. అవసరమైతే ప్రత్యామ్నాయ మార్గాలపై మరోసారి సమగ్ర అధ్యయనం నిర్వహించి, అన్ని వివరాలను పారదర్శకంగా ప్రజల ముందుంచాలి.ఒక బుల్లెట్ ట్రైన్ కేవలం వేగవంతమైన రవాణా వ్యవస్థ మాత్రమే కాదు. అది ఒక ప్రాంత భవిష్యత్తును మార్చగల అభివృద్ధి చిహ్నం. పరిశ్రమలు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. యువతకు కొత్త అవకాశాలు లభిస్తాయి. ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది.సూర్యాపేట ప్రజలు



కోరుతున్నది ప్రత్యేక హక్కు కాదు. భారత రాజ్యాంగం కల్పించిన సమాన అభివృద్ధి అవకాశమే. ప్రజాస్వామ్యంలో ప్రజల ఆకాంక్షలను వినడం ప్రభుత్వాల బాధ్యత. ఆ ఆకాంక్షలను శాంతియుతంగా, వాస్తవాల ఆధారంగా వ్యక్తపరచడం ప్రజల హక్కు.

-అందుకే మా విజ్ఞప్తి సూర్యాపేటను వినండి.

సూర్యాపేటను అభివృద్ధి ప్రణాళికల్లో భాగం చేయండి. సూర్యాపేటకు రైల్వే, బుల్లెట్ ట్రైన్ వంటి భవిష్యత్ మౌలిక సదుపాయాలపై సమగ్ర పరిశీలన చేపట్టి న్యాయం చేయండి.అభివృద్ధి కొందరికే పరిమితం కాకూడదు. ప్రతి ప్రాంతానికి సమానంగా చేరినప్పుడే అది నిజమైన అభివృద్ధి అవుతుంది.

# నార్త్ ఈస్ట్ అకాడమీలో కలకలం: తోటి ట్రైనీ ఐ పి ఎస్,పై లైంగిక వేధింపుల కేసు

హంసకలం వార్త

హైదరాబాద్ శివారులోని ప్రతిష్టాత్మక సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పోలీస్ అకాడమీ లో ఒక ట్రైనీ ఐ పి ఎస్ అధికారిపై లైంగిక వేధింపుల ఆరోపణలు వెల్లువెత్తాయి. తోటి మహిళా ట్రైనీ ఐ పి ఎస్ అధికారిపై లైంగికంగా వేధించడమే కాకుండా, ప్రైవేట్ వీడియోలతో బెదిరింపులకు పాల్పడినట్లుగా ఉదయ్ కృష్ణారెడ్డి అనే ట్రైనీ అధికారిపై అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.?ఏం జరిగింది? బాధిత మహిళా అధికారి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. నిందితుడు ఉదయ్ కృష్ణారెడ్డి కొంతకాలంగా ఆమెను వేధిస్తున్నాడు. నిందితుడు తనను గదిలోకి బలవంతంగా లాక్కెళ్లి లైంగికంగా వేధించాడని ఆమె ఆరోపించారు. అంతటితో ఆగకుండా, ఆమె ప్రైవేట్ వీడియోలను రికార్డు చేసి, వాటిని ఆమె భర్తకు పంపిస్తానని బెదిరిస్తూ బ్లాక్ మెయిల్ చేస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వ్యవహారం అకాడమీలో ఒక్కసారిగా ప్రకంపనలు సృష్టించింది. ?కేసు నమోదు.. దర్యాప్తు ముమ్మరం మహిళా అధికారి ఫిర్యాదును స్వీకరించిన అత్తాపూర్ పోలీసులు, నిందితుడిపై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై అకాడమీ వర్గాల్లోనూ తీవ్ర చర్చ నడుస్తోంది. ప్రస్తుతం పోలీసులు ఈ వ్యవహారంపై లోతుగా దర్యాప్తు




చేపట్టారు. నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.

# పట్టణాల్లోనూ ‘ఇందిరమ్మ ఇళ్లు’.. రేపటి నుంచి సరికొత్త గృహ నిర్మాణ పథకం



హంసకలం వార్త

గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వం, ఇప్పుడు తన దృష్టిని పట్టణాలపైకి మళ్లించింది. పట్టణాల్లోని తక్కువ ఆదాయ వర్గాల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇందులో భాగంగా ‘ఇందిరమ్మ ఇళ్లు -- ఎస్‌ఐజీ హౌసింగ్ టవర్స్’ పథకాన్ని ప్రభుత్వం రేపు ప్రారంభించనుంది.

-అపార్ట్‌మెంట్ తరహాలో ఆధునిక గృహాలు

హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ఈ పథకాన్ని పైలట్ ప్రాజెక్టుగా ప్రభుత్వం ప్రారంభించబోతోంది. పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వసతులతో కూడిన ఆధునిక అపార్ట్‌మెంట్‌లను అందించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం. స్వచ్ఛమైన గాలి, వెలుతురుతో పాటు నాణ్యమైన నిర్మాణ ప్రమాణాలతో కూడిన హౌసింగ్ టవర్లను నిర్మించాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది.

-రేపు పూర్తి వివరాల వెల్లడి

ఈ పథకానికి సంబంధించి దరఖాస్తు చేసుకునే విధానం, అర్హతలు, కేటాయింపుల నిబంధనలను ప్రభుత్వం రేపు అధికారికంగా ప్రకటించనుంది. పట్టణాల్లో భూమి ధరలు ఎక్కువగా ఉన్న దృష్ట్యా, అపార్ట్‌మెంట్ పద్ధతిలో ఎక్కువ మందికి ఇళ్లను అందించేలా ప్రభుత్వం వ్యూహరచన చేస్తోంది. అర్హులైన పేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# బీద ఆర్యవైశ్యుల సంక్షేమానికి సమగ్ర కార్యాచరణ చేపట్టాలి:మీలా వంశీ

హంసకలం వార్త



తెలంగాణలోని బీద ఆర్యవైశ్యుల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూర్యాపేట జిల్లా మాజీ యువజన అధ్యక్షుడు,తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య ప్రకటన కమిటీ సభ్యుడు మీలా వంశీ,రాష్ట్ర సంఘం అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణకు బహిరంగ లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.బీద ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం కేటాయించిన నిధులను విద్య,వైద్య రంగాల్లో శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఆధునిక సౌకర్యాలతో కళాశాలలు, విద్యాసంస్థలు,పేదలకు అందుబాటులో ఉండే వైద్యశాలలను ఏర్పాటు చేయాలని కోరారు.సభ్యత్వ రుసుముల ద్వారా జిల్లాలకు రావాల్సిన నిధులను జీఓ ప్రకారం త్వరగా విడుదల చేసి,పారదర్శకంగా వినియోగించే విధానం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఉమ్మడి రాష్ట్ర కాలం నాటి డిపాజిట్ నిధులపై వచ్చే వడ్డీని అన్ని జిల్లాలకు సమానంగా పంపిణీ చేసి, విద్య,ఉపాధి,సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించాలని సూచించారు.ఆర్థిక ఇబ్బందులతో ఉన్నత విద్యకు దూరమవుతున్న విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు,ఫీజు సహాయం,పుస్తకాలు,హాస్టల్ సదుపాయాలు కల్పించాలని, జిల్లాల అధ్యక్షుల ద్వారా నిధుల వినియోగంలో పూర్తి పారదర్శకత పాటించాలని కోరారు. అలాగే రాష్ట్ర, జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తున్న బీద ఆర్యవైశ్య క్రీడాకారులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు,స్కాలర్‌షిప్‌లు అందించి,ప్రత్యేక గుర్తింపు కల్పించాలని సూచించారు.రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం ప్రతి నిర్ణయం సమాజంలోని అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూరేలా ఉండాలని, జిల్లా సంఘాలతో సమన్వయం పెంచుకుని సమగ్ర సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తే సంఘంపై సభ్యుల విశ్వాసం మరింత బలోపేతం అవుతుందని మీలా వంశీ తన బహిరంగ లేఖలో పేర్కొన్నారు.

# ఆలేరులో ఘనంగా జగన్నాథ స్వామి రథయాత్ర

-పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య


హంసకలం వార్త



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో అత్యంత వైభవంగా ఆదివారం నిర్వహించిన జగన్నాథ స్వామి రథయాత్రలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు ఈ సందర్భంగా వేదపండితుల మంత్రోచ్ఛారణలు, భక్తుల గోవింద నామస్మరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం సంప్రదాయబద్ధంగా జగన్నాథ స్వామి రథాన్ని తాడుతో లాగి స్వామివారి సేవలో పాల్గొన్నారు. అలాగే భక్తి, వినయానికి ప్రతీకగా బంగారు, వెండి చీపురుతో రథం ముందు ఊడ్చే సేవ (చేరా పహారా సేవ) నిర్వహించి స్వామివారికి తన భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ జగన్నాథ స్వామి వారి కృపతో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్రంలో శాంతి, సుభిక్షాలు నెలకొనాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐకమత్యాన్ని, భక్తి భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు

# బిజినెస్

## శాంసంగ్ కీలక నిర్ణయం- అమెరికాలో ఉద్యోగాల కోత



ప్రముఖ టెక్నాలజీ దిగ్గజం శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ అమెరికాలో తన కార్యకలాపాలను పునర్వ్యవస్థీకరించే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. న్యూజెర్సీలోని తన శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ అమెరికా (ఎస్ఈఏ) ప్రధాన కార్యాలయాన్ని టెక్సాస్‌కు తరలించడంతో పాటు, పెద్ద ఎత్తున ఉద్యోగాల కోతను ప్రకటించింది. ఈ మార్పుల వల్ల వందలాది మంది ఉద్యోగులపై ప్రభావం పడనుంది. ప్రధాన కార్యాలయాన్ని న్యూజెర్సీలోని ఎంగిల్‌వుడ్ క్లిఫ్స్ నుంచి టెక్సాస్‌లోని ప్లానోకు తరలించే ప్రక్రియలో భాగంగా 739 ఉద్యోగాలపై ప్రభావం పడుతుందని శాంసంగ్ ధృవీకరించింది. వీరిలో ఎక్కువ మందికి టెక్సాస్‌కు మారేందుకు అవకాశం కల్పించగా, ఆసక్తి చూపని వారిని విధుల నుంచి తొలగించారు. దీనికి అదనంగా, టెక్సాస్‌లోని ప్లానో కార్యాలయంలో మొబైల్ విభాగంతో సహా సుమారు 100 మంది ఉద్యోగులను కూడా తొలగించినట్లు కంపెనీ అంతర్గత పత్రాల ద్వారా వెల్లడైంది. జూన్ 30న సంస్థ వ్యాప్తంగా ఉద్యోగాల కోత ఉంటుందని ఉద్యోగులకు సమాచారం అందినట్లు తెలుస్తోంది. గత కొన్ని వారాలుగా 30 మందికి పైగా సీనియర్ సేల్స్, మార్కెటింగ్ సిబ్బంది తాము కంపెనీని వీడుతున్నట్లు లింక్డ్‌ఇన్‌లో పోస్టులు పెట్టారు. ఈ మార్పులపై శాంసంగ్ స్పందిస్తూ, "వివిధ బృందాలను ఒకేచోటికి తీసుకురావడం ద్వారా సంస్థాగత సామర్థ్యాన్ని పెంచేందుకు, మెరుగైన సహకార వాతావరణాన్ని సృష్టించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాం. వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ, ఏఐ ఎకోసిస్టమ్‌లో భాగం కావాలనే లక్ష్యంతోనే టెక్సాస్‌కు మారుతున్నాం," అని వివరించింది. ఇది ప్రపంచవ్యాప్త పునర్వ్యవస్థీకరణ కాదని, కేవలం అమెరికాలోని కార్యకలాపాలను ప్రస్తుత వ్యాపార ప్రాధాన్యతలకు అనుగుణంగా మార్చడమేనని స్పష్టం చేసింది.

## బ్యాంకులు భళా




**-22% పెరిగిన యాక్సిస్ బ్యాంక్ లాభం**

జూన్ త్రైమాసికంలో ప్రైవేట్ రంగంలోని యాక్సిస్ బ్యాంక్ కన్సాలిడేటెడ్ నికర లాభం 22.23% వృద్ధి చెంది రూ.7,632.31 కోట్లకు చేరుకుంది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో లాభం రూ.6,243.72 కోట్లుగా ఉంది. స్టాండ్ ఎలోన్ ప్రాతిపదికన నికర లాభం 23% పెరిగి రూ.7,114 కోట్లకు చేరుకుంది. నికర వడ్డీ ఆదాయం రూ.14,646 కోట్లుగా ఉంది.

**-ఐసీఐసీఐ బ్యాంక్ లాభంలో 14% వృద్ధి**

ప్రైవేట్ రంగంలోని ఐసీఐసీఐ బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026-27) జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికానికి కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన రూ.15,440 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికానికి ప్రకటించిన నికర లాభం (రూ.13,558 కోట్లు)తో పోల్చితే వృద్ధి 13.88 శాతంగా ఉంది. ఏప్రిల్-జూన్ త్రైమాసికానికి స్టాండ్‌ఎలోన్ ప్రాతిపదికన బ్యాంక్ నికర లాభం క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోల్చితే 15.95% వృద్ధితో రూ.14,804 కోట్లకు చేరుకుంది. నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) వార్షిక ప్రాతిపదికన 12.7% పెరిగి రూ.24,384 కోట్లకు చేరుకుంది. స్థూల నిరర్ధక ఆస్తులు (ఎన్‌పీఏ) 1.67% నుంచి 1.38 శాతానికి తగ్గాయి.

**-పీఎన్‌బీ లాభంలో మూడింతల వృద్ధి**

ప్రభుత్వ రంగంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ).. జూన్ త్రైమాసికంలో స్టాండ్‌ఎలోన్ ప్రాతిపదికన రూ.5,253 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గత ఏడాది ఇదే కాలం (రూ.1,675 కోట్లు)తో పోల్చితే లాభం ఏకంగా మూడింతలు వృద్ధి చెందింది. నూతన పన్ను విధానానికి మారడంతో పన్ను భారం రూ.3,358 కోట్లకు తగ్గడం లాభాల్లో పెరుగుదలకు ప్రధాన కారణమని బ్యాంక్ తెలిపింది. అంతేకాకుండా తొలి త్రైమాసికంలో రూ.5,000 కోట్లకు పైగా లాభాన్ని ఆర్జించటం బ్యాంక్ చరిత్రలోనే ఇది మొదటిసారని పీఎన్‌బీ ఎండీ, సీఈఓ అశోక్ చంద్ర తెలిపారు. కాగా సమీక్షా త్రైమాసికంలో బ్యాంక్ మొత్తం ఆదాయం రూ.37,231 కోట్ల వద్ద స్థిరంగా ఉండగా.. వడ్డీ ఆదాయం మాత్రం రూ.31,964 కోట్ల నుంచి రూ.32,897 కోట్లకు పెరిగింది.

## శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో కలకలం.. విమానాలపై లేజర్ దాడులు!

హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఆర్‌జీఐఏ) పరిసరాల్లో విమానాల భద్రతకు సరికొత్త ముప్పు పొంచి ఉంది. విమానాలు టేకాఫ్ అవుతున్నప్పుడు లేదా ల్యాండింగ్ కోసం వస్తున్నప్పుడు వాటిపైకి శక్తివంతమైన లేజర్ కిరణాలను ప్రయోగించే ఘటనలు నగరంలో ఆందోళనకరంగా పెరుగుతున్నాయి. గడిచిన రెండేళ్లలో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ పరిధిలో ఇలాంటివి 100కు పైగా కేసులు నమోదు కావడం ఏవియేషన్ రంగాన్ని ఉలిక్కిపడేలా చేసింది. దాదాపు రెండు వారాల క్రితం జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్ నగరం నుండి హైదరాబాద్ వచ్చిన లూఫ్తాన్సా విమానానికి ల్యాండింగ్ సమయంలో ఒక ప్రమాదకరమైన అనుభవం ఎదురైంది. రన్‌వేపైకి వస్తున్న క్రమంలో విమానం కాక్‌పిట్‌పైకి ఒక్కసారిగా లేజర్ కాంతి దూసుకొచ్చింది. అత్యంత కీలకమైన ల్యాండింగ్ సమయంలో లేజర్ వెలుతురు వల్ల పైలట్ల కంటి చూపునకు తాత్కాలికంగా అంతరాయం కలిగింది. పైలట్లు సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం, దేశవ్యాప్తంగా 43 విమానాశ్రయాలలో 1,000కు పైగా ఇలాంటి లేజర్ ఘటనలు నమోదు కాగా.. అందులో 10 శాతం కేవలం హైదరాబాద్‌లోనే జరిగాయి. ముంబై, బెంగళూరు వంటి పెద్ద నగరాల కంటే హైదరాబాద్‌లోనే ఈ తరహా కేసులు రెండింతలు ఎక్కువగా ఉన్నాయి. దేశంలో ఢిల్లీ, చెన్నై, కోల్‌కతా తర్వాత హైదరాబాద్ ఈ జాబితాలో నాలుగో స్థానంలో నిలిచింది. "కేవలం కొన్ని సెకన్ల పాటు లేజర్ కాంతి పైలట్ల కళ్లపై పడినా వారు తాత్కాలికంగా గుడ్డివారవుతారు. ఇది విమాన భద్రతకు తీవ్ర ముప్పు" అని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ ప్రెసిడెంట్ కెప్టెన్ సి.ఎస్.రంధావా ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో శంషాబాద్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఎయిర్‌పోర్ట్ చుట్టుపక్కల ఉన్న ఫాంహౌస్‌లు, ఫంక్షన్ హాళ్లు, పెళ్లి వేడుకల్లో వాడే డీజే లైట్లు, హై-పవర్ లేజర్ బీమ్స్ విమానాల మార్గానికి అడ్డుగా వస్తున్నట్లు గుర్తించారు. ఎయిర్‌పోర్ట్ పరిసరాల్లోని నాలుగు ఫాంహౌస్‌లు, రెండు వెడ్డింగ్ హాళ్ల యజమానులకు పోలీసులు ఇప్పటికే తీవ్ర హెచ్చరికలతో కూడిన నోటీసులు జారీ చేశారు. విమానాల భద్రతకు భంగం కలిగించేలా లేజర్ లైట్లు వాడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## కోహ్లీ-గంభీర్ మధ్య విభేదాలు- ఒక్క ఫొటోతో క్లారిటీ ఇచ్చేశారుగా!




ఇంటర్నెట్ డెస్క్: భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ మధ్య విభేదాలు ఉన్నాయంటూ గత కొంతకాలంగా సాగుతున్న ఊహాగానాలకు తెరపడినట్లే కనిపిస్తోంది. ఇంగ్లండ్ పర్యటనలో ఇద్దరి మధ్య సఖ్యత లేదంటూ సోషల్ మీడియాలో జరిగిన చర్చలకు తాజాగా ఓ ఫొటోతో ఆ ఇద్దరూ సమాధానం ఇచ్చేశారు. ఇంగ్లండ్‌తో సిరీస్ నిర్ణయాత్మక మూడో వన్డేకు ముందు లండన్‌లోని భారత హైకమిషన్‌లో జరిగిన కార్యక్రమంలో కోహ్లీ, గంభీర్ పక్కపక్కనే కూర్చుని సరదాగా నవ్వుతూ కనిపించారు. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇంగ్లండ్ పర్యటన సమయంలో కోహ్లీ-గంభీర్ మధ్య సంబంధాలపై పలు ఊహాగానాలు వినిపించాయి. నెట్స్‌లో ఇద్దరూ ఎక్కువగా మాట్లాడుకోవడం లేదని, దాంతో భారత జట్టు డ్రెస్సింగ్ రూమ్‌లో వాతావరణం సరిగా లేదని కొందరు అభిమానులు అభిప్రాయపడ్డారు. అయితే భారత హైకమిషన్ కార్యక్రమంలో కనిపించిన దృశ్యాలు అందుకు భిన్నమైన సందేశాన్ని ఇచ్చాయి. ఇద్దరూ ఆత్మీయంగా మాట్లాడుకుంటూ, నవ్వుతూ కనిపించడంతో ఆ పుకార్లకు చెక్ పడినట్లు అయింది.

**-లార్డ్స్‌లోనూ మాట్లాడుకున్నారు..**

పుకార్లు చెలరేగిన కొద్ది రోజులకే లార్డ్స్ మైదానంలో కోహ్లీ, గంభీర్ కలిసి చర్చించుకుంటూ కనిపించారు. మూడో వన్డే టాస్‌కు ముందు బౌండరీ లైన్ దగ్గర ఇద్దరూ చాలాసేపు మాట్లాడుకోవడం కెమెరాల్లో నమోదైంది. ఇదే సమయంలో భారత బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ కూడా వారిద్దరి మధ్య విభేదాల వార్తలను కొట్టిపారేశారు. 'విరాట్, గౌతమ్ ఈరోజే దాదాపు పదిసార్లు మాట్లాడుకున్నారు. వాళ్ల మధ్య వారధిగా ఎవరో ఉండాల్సిన అవసరం లేదు. ఈ పుకార్లు ఎక్కడి నుంచి వస్తున్నాయో తెలియదు. కానీ అవి వస్తూనే ఉంటాయి' అని కోటక్ వ్యాఖ్యానించాడు.

# క్రీడలు

## జపాన్ ఓపెన్ టైటిల్ విజయం- పీవీ సింధు భావోద్వేగం



ఇంటర్నెట్ డెస్క్: జపాన్ ఓపెన్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నీ విజేతగా నిలిచిన భారత స్టార్ షట్లర్ పీవీ సింధు తన గెలుపుపై స్పందించింది. ఈ టైటిల్ అందుకున్న తొలి భారత మహిళగా చరిత్ర సృష్టించిన సింధు.. భావోద్వేగానికి గురైంది. కష్టకాలంలో కూడా తనపై నమ్మకం కోల్పోలేదని. అదే తన విజయానికి కారణమైందని వెల్లడించింది. వచ్చే నెలలో జరగనున్న ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో ఇదే జోరును కొనసాగించి రికార్డు స్థాయిలో ఆరో పతకాన్ని సాధించడమే తన లక్ష్యమని స్పష్టం చేసింది. కాగా ఫైనల్ పోరులో జపాన్‌కు చెందిన స్టార్ ప్లేయర్ యమగూచిపై 21-17, 21-17 వరుస సెట్లలో సింధు గెలుపొందిన సంగతి తెలిసిందే. ఈ గెలుపు నాకు ఎంతో ప్రత్యేకం. చాలా కాలంగా దీని కోసమే కష్టపడుతున్నాను. గెలిచిన వెంటనే నా కళ్లలో ఆనందభాష్పాలు వచ్చాయి. గత 19 నెలలుగా టైటిల్ కోసం ఎదురుచూస్తున్నాను. చాలా మంది 'ఇక సింధు పని అయిపోయిందా?' అని ప్రశ్నించినా.. నేను మాత్రం నా మీద నమ్మకం కోల్పోలేదు. నేను చేయగలనని ఎప్పుడూ విశ్వసించాను. ఆ నమ్మకమే నన్ను గెలిపించింది. ఈ ప్రయాణంలో నాకు తోడున్న నా కోచ్‌లకు, నా వెన్నంటే ఉన్న తల్లిదండ్రులు, నా భర్త, అత్తమామలకు కృతజ్ఞతలు ' అని సింధు వెల్లడించింది. 2024 డిసెంబర్‌లో సయ్యద్ మోదీ ఇంటర్నేషనల్ టైటిల్ గెలిచిన తర్వాత సింధుకు ఇది తొలి మేజర్ టైటిల్. అలాగే 2019 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం సాధించిన తర్వాత ఆమె ఖాతాలో చేరిన అత్యంత ప్రతిష్ఠాత్మక గెలుపు కూడా ఇదే.

## ఫిఫా ఫైనల్.. అర్జెంటీనాను స్పెయిన్ ఓడిస్తుంది: బ్రెజిల్ ఫుట్‌బాల్ దిగ్గజం




ఇంటర్నెట్ డెస్క్:

ఫుట్‌బాల్ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తోన్న ఫిఫా ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ మరికొద్ది గంటల్లో ప్రారంభం కానుంది. డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా, స్పెయిన్ జట్లు టైటిల్ పోరులో తలపడనున్నాయి. ఈ క్రమంలో బ్రెజిల్ ఫుట్‌బాల్ దిగ్గజం రొనాల్డో నజారియో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనంగా మారాయి. అర్జెంటీనాపై స్పెయిన్ విజయం సాధించి ప్రపంచ కప్‌ను కైవసం చేసుకుం టుందని అతడు జోస్యం చెప్పాడు. టోర్నీ మొత్తం స్పెయిన్ ఆధిపత్య ఆటతీరును ప్రదర్శిం చిందని, ఫైనల్‌లోనూ అలాగే ఆడి గెలుస్తుందని అభిప్రాయ పడ్డాడు. నా అంచనా ప్రకారం ఫిఫా ప్రపంచ కప్ 2026 స్పెయిన్ గెలుస్తుంది. అది కూడా సునాయసంగా విజయం సాధించే అవకాశం ఉంది. నాకు మొదటి నుంచి ఫ్రాన్స్, స్పెయిన్ జట్లే టైటిల్ ఫేవరెట్లు. స్పెయిన్ ఒకటి లేదా రెండు గోల్స్ ఆధిక్యంలోకి వెళ్తే అర్జెంటీనా తిరిగి పుంజుకునే అవకాశాలు చాలా తక్కువ. ఎందుకంటే బంతిపై ఆధిపత్యం మొత్తం స్పెయిన్ చేతుల్లోనే ఉంటుంది' అని రొనాల్డో విశ్లేషించాడు.

**-అర్జెంటీనా చరిత్ర సృష్టిస్తుందా?**

డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా ఈసారి కూడా ఫైనల్‌లో విజయం సాధిస్తే వరుసగా రెండు ప్రపంచ కప్‌లు గెలిచిన రెండో జట్టుగా చరిత్ర సృష్టిస్తుంది. 1962లో బ్రెజిల్ తొలిసారిగా ఈ ఘనత సాధించింది. మరోవైపు స్పెయిన్ మాత్రం టోర్నీలో అద్భుతమైన డిఫెన్స్‌తో ఆకట్టుకుంది. గత ఏడు ప్రపంచకప్ మ్యాచ్‌ల్లో ఒక్క గోల్ మాత్రమే సమర్పించు కోవడం విశేషం.

# అవకాశాల కోసం అన్నింటికీ ఒప్పుకోను

## కాజల్ ఆసక్తికర వ్యాఖ్యలు



### రామాయణం సినిమా కాదు.. భారత్‌ను ప్రపంచానికి పరిచయం చేసే ప్రయాణం: రకుల్

ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న 'రామాయణం' చిత్రంలో భాగం కావడం తనకు గర్వకారణమని హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ పేర్కొంది. ఇది కేవలం ఓ సినిమా కాదని, భారత చరిత్ర, సంస్కృతి, వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేసే గొప్ప ప్రయాణమని చెప్పింది. ఈ చిత్రంతో ప్రేక్షకులు ఓ అద్భుతమైన ప్రపంచంలోకి అడుగుపెట్టబోతున్నారని తెలిపింది. ఢిల్లీలో ఇటీవల జరిగిన 'రామాయణం' ట్రైలర్ లాంచ్ కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలను రకుల్ ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకుంది. ఈ సందర్భంగా తన ఆనందాన్ని అభిమానులతో పంచుకుంటూ.. ఇంత భారీ స్థాయి చిత్రంలో భాగం కావడం జీవితాంతం గుర్తుండిపోయే అనుభూతిగా అభివర్ణించింది. భారత్‌కు ప్రపంచ వేదికపై ప్రాతినిధ్యం వహిస్తున్న భావన మాటల్లో చెప్పలేనిదని తన పోస్టులో పేర్కొంది. నితేశ్ తివారీ తెరకెక్కిస్తున్న ఈ పౌరాణిక చిత్రంలో రకుల్ ప్రీత్ సింగ్ శూర్పణఖ పాత్రలో కనిపించనుంది. రావణాసురుడి సోదరిగా కథలో కీలక పాత్ర పోషించనున్న ఆమె లుక్‌పై ఇప్పటికే ఆసక్తి నెలకొంది. ఈ చిత్రంలో శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్ నటిస్తున్నారు. రెండు భాగాలుగా రూపొందుతున్న ఈ చిత్రంలో తొలి భాగాన్ని 2026 దీపావళికి విడుదల చేయనున్నారు. రెండో భాగం 2027 దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది. భారీ బడ్జెట్‌తో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ సినిమాను నిర్మిస్తున్నారు.



చిత్ర పరిశ్రమలో రెండు దశాబ్దాలుగా రాణిస్తున్న ప్రముఖ నటి కాజల్ అగర్వాల్.. కెరీర్, వ్యక్తిగత జీవితం పట్ల తన దృక్పథం ప్రస్తుతం పూర్తిగా మారిందని వెల్లడించారు. మాతృత్వపు మాధుర్యాన్ని ఆస్వాదిస్తున్న తాను, ఇప్పుడు మనసుకు నచ్చని విషయాలకు నిర్మొహమాటంగా 'నో' చెబుతున్నానని స్పష్టం చేశారు. కేవలం అవకాశాల కోసమే ప్రతిదానికి 'యస్' చెప్పాల్సిన అవసరం లేదని ఆమె అభిప్రాయపడ్డారు. నలభై ఏళ్ల వయసులో అడుగుపెట్టి, నాలుగేళ్ల కుమారుడు నీల్‌కు తల్లిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న తరుణంలో తన ఆలోచనా విధానంలో మార్పులు వచ్చాయని కాజల్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. "ప్రస్తుతం ఏదైనా కథ వింటున్నప్పుడు ఒక తల్లిగా ఆలోచిస్తున్నాను. భవిష్యత్తులో నా కుమారుడు 'ఇది మా అమ్మ సినిమా' అని గర్వంగా చెప్పుకునేలా ఉండాలని కోరుకుంటున్నాను" అని ఆమె తెలిపారు. కెరీర్ తొలినాళ్లలో శరీరాకృతి, పాత్రల విషయంలో ఒత్తిళ్లకు తలొగ్గినప్పటికీ, ఇప్పుడు అలాంటి వాటికి ఆస్కారం ఇవ్వనని స్పష్టం చేశారు. ప్రస్తుతం తాను నటిస్తున్న బాలీవుడ్ చిత్రం 'ది ఇండియన్ స్టోరీ'లో న్యాయవాది అర్చన పాత్రను పోషిస్తున్నట్లు కాజల్ వివరించారు. తన శారీరక, మానసిక దృఢత్వానికి నిత్యం చేసే యోగా, వారానికి రెండుసార్లు చేసే వెయిట్ ట్రైనింగ్ మరియు శాకాహారమే ప్రధాన కారణమని ఆమె పేర్కొన్నారు. ఆరోగ్యమే అత్యంత ముఖ్యమని, మిగతావన్నీ ఆ తర్వాతేనని ఆమె హితవు పలికారు. సోషల్ మీడియాను 'బ్రెయిన్ పాయిజనింగ్' (మెదడుకు విషం) తో పోల్చిన కాజల్.. మానసిక ప్రశాంతత కోసం దానికి సాధ్యమైనంత దూరంగా ఉండటమే శ్రేయస్కరమని సూచించారు. నటి దీపికా పదుకొణె ప్రతిపాదించిన ఎనిమిది గంటల పని విధానానికి తాను మద్దతు తెలుపుతున్నానని, తన ఒప్పంద పత్రాల్లోనూ ఇటువంటి నిబంధనలను చేర్చుతానని వెల్లడించారు. అంతేకాకుండా, ఆదివారాలను పూర్తిగా తన కుటుంబానికే కేటాయిస్తానని ఆమె స్పష్టం చేశారు.

### నాకు ఎవరి అనుమతి అక్కర్లేదు ఇక నా జీవితం నాదే

## అనుపమ పరమేశ్వరన్

ప్రముఖ నటి అనుపమ పరమేశ్వరన్ సోషల్ మీడియాలో ఒక ఆసక్తికరమైన, భావోద్వేగ పోస్ట్ చేశారు. తనకు శాంతి దొరికిందని, ఇకపై ఎలాంటి అనుమతులు తీసుకోవాల్సిన అవసరం లేదని, భయపడాల్సిన పనిలేదని స్పష్టం చేశారు. "నా గొంతుకను నేనే ఎంచుకుంటా" అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశమయ్యాయి. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె రాస్తూ, "కొన్నిసార్లు శాంతిని కనుగొనడానికి కొన్నింటిని వదిలేయాల్సి ఉంటుంది. ఈ రోజు నాకు ఆ శాంతి దొరికింది. ఈ రోజు నుంచి నా గొంతుకను, నా జీవితాన్ని నేనే ఎంచుకుంటాను. ఇకపై అనుమతులు లేవు, భయాలు లేవు. నన్ను నేను వెతుక్కుంటూ నా జీవితాన్ని ప్రేమిస్తున్నాను" అని పేర్కొన్నారు. చాలా కాలంగా చెప్పాలనుకున్న విషయాన్ని ఇప్పుడు చెబుతున్నానని, ఇంతకాలం దాన్ని చెప్పేందుకు తనను అనుమతించలేదని ఆమె అన్నారు. అభిమానులందరికీ "ఐ లవ్యూ" చెప్పారు. తనపై నమ్మకం ఉంచి, అండగా నిలిచిన అభిమానులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ప్రతి సందేశం, ప్రతి ప్రార్థన తనకు అవసరమైన సమయంలో చేరాయని పేర్కొన్నారు. తనను తిరిగి తన దగ్గరకు చేర్చినందుకు యూనివర్స్‌కు కృతజ్ఞతలు తెలిపారు. స్వేచ్ఛను, తనను తాను ఎంచుకోవడాన్ని సంపూర్ణంగా స్వీకరిస్తున్నట్లు అనుపమ తన పోస్ట్‌ను ముగించారు. ఇక అనుపమ కెరీర్ విషయానికొస్తే, ప్రస్తుతం ఆమె శర్వానంద్ హీరోగా, సంపత్ నంది దర్శకత్వంలో వస్తున్న యాక్షన్ డ్రామా 'భోగి'లో నటిస్తున్నారు. ఈ చిత్రంలో ఆమె కందుల సులోచన రాణి అనే పాత్రలో కనిపించనున్నారు. సులోచన పల్లెటూరి యువతిగా, ప్రకృతితో మమేకమయ్యే బలమైన పాత్రలో కనిపిస్తారని తెలుస్తోంది. ఈ సినిమాలో శర్వానంద్ 'గంగ' అనే పాత్రలో నటిస్తున్నట్లు గతంలోనే మేకర్స్ ప్రకటించారు.





### జాతీయ అవార్డుల విజేతలకు మెగాస్టార్ చిరంజీవి అభినందనలు

72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల విజేతలకు మెగాస్టార్ చిరంజీవి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా స్పందించిన ఆయన, ప్రతి విజేతకు తన శుభాకాంక్షలు అందజేశారు. ముఖ్యంగా, ఉత్తమ తెలుగు చిత్రంగా నిలిచిన 'కమిటీ కుర్రోళ్ళు' చిత్ర బృందాన్ని అభినందిస్తూ, ఆ సినిమా నిర్మాత, తన సోదరుడి కుమార్తె నిహారిక కొణిదెలను చూసి ఎంతో గర్వపడుతున్నానని చిరంజీవి పేర్కొన్నారు. అలాగే 'పుష్ప 2' చిత్రానికి ఉత్తమ స్క్రీన్‌ప్లే విభాగంలో అవార్డు గెలుచుకున్న సుకుమార్‌కు, 'కల్కి 2898 ఏడీ' చిత్రానికి గాను ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రంగా ఎంపికైనందుకు దర్శకుడు నాగ్ అశ్విన్, వైజయంతీ మూవీస్ బృందానికి ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. "నాలుగోసారి ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డుకు ఎంపికైన నా ఆప్తమిత్రుడు మమ్ముట్టికి హృదయపూర్వక శుభాకాంక్షలు. ఇది అసాధారణ విజయం" అని చిరంజీవి కొనియాడారు. 'లక్కీ భాస్కర్' చిత్రానికి ఉత్తమ సంభాషణల రచయితగా నిలిచిన వెంకీ అట్లూరిని, '35' చిత్రం ఉత్తమ బాలల చిత్రంగా ఎంపికవడం పట్ల చిరంజీవి హర్షం వ్యక్తం చేశారు. అదే చిత్రంలో తన ప్రతిభకు గాను ఉత్తమ బాలనటుడిగా అవార్డు గెలుచుకున్న అరుణ్ దేవ్‌ను కూడా ఆయన అభినందించారు. వీరితో పాటు దేశవ్యాప్తంగా వివిధ విభాగాల్లో పురస్కారాలు అందుకున్న ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, భారతీయ సినిమా మరింత ఉన్నత శిఖరాలకు చేరుకుని, తరతరాలకు స్ఫూర్తినివ్వాలని చిరంజీవి ఆకాంక్షించారు.

Edited, Printed,Published and Owned by Vadla Madhusudhan chary, H. NO. 42-397 Anjaiah- Nagar, Behind Hanuman temple, ALLWYN COLONY Medchal Malkajgiri, Telangana 500037,
Printed at NALIVELLI EXPRESS, PUBLISHED FROM HNo1-1A9T-10,Main road, pattikonda kurnool, Andhrapradesh 518380, Cell.No.9966555449